



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 81 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 30 నవంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## మహారాష్ట్రలో ఏం జరుగుతోంది

### మూడు చెరువుల నీళ్లు తాగిస్తోన్న షిండే చెప్పా పెట్టకుండా అవుట్ !



**ముంబై :** మహారాష్ట్ర లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి రోజులు గడుస్తోన్నప్పటికీ ఇంకా ముఖ్యమంత్రి ఎవరనేది తేలట్లేదు. ముఖ్యమంత్రి పీఠంపై పీటముడి పడింది. ప్రతిష్ఠంభన కొనసాగుతూనే వస్తోంది. మహారాష్ట్రతో పాటే ఎన్నికలను ఎదుర్కొన్న జార?ండ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఇక్కడ మాత్రం జాప్యం జరుగుతోంది. సీఎం కుర్చీ కోసం పట్టిన పట్టు.. మహారాష్ట్రలో ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో ఎలాంటి స్పష్టతా రావాట్లేదు. భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం నాన్చుడు ధోరణిని ప్రదర్శిస్తోంది. వరుసగా రెండోసారి ఏక్‌నాథ్ షిండేకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలంటూ శివసేన పట్టుబట్టడం దీనికి ప్రధాన కారణం. సొంతంగా

మిగతా 2

## క్రికెటర్ పెట్టిన రాజకీయ పార్టీ

### క్రికెట్ టోర్నీకే ఎసరు పెట్టింది



వన్డే క్రికెట్‌లో ప్రపంచ కప్ తర్వాత అత్యంత పెద్ద టోర్నీ చాంపియన్స్ ట్రోఫీ. దీని నిర్వహణలోనూ ఓ ప్రత్యేకత ఉంది. ఆ ఏడాది వన్డే ప్రపంచ కప్ జరిగితే వన్డే తరహాలో.. టి20 ప్రపంచ కప్ జరిగితే టి20 పద్ధతిలోనూ చాంపియన్స్ ట్రోఫీ నిర్వహిస్తారు. కాగా, 2025 ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే, భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్ వెళ్లేందుకు భారత్ నిరాకరిస్తోంది. మరో మూడు నెలలు కూడా సమయం లేని వేళ.. ట్రోఫీ షెడ్యూల్ వెలువడలేదు. అయితే, శుక్రవారం ఐసీసీ దీనికి తెరదించనుంది. తమ మ్యాచ్‌లు తటస్థ వేదికపై నిర్వహించేలా హైబ్రిడ్ పద్ధతిని భారత్ కోరుతోంది. ఆతిథ్య పాక్ మాత్రం ససేమిరా అంటోంది. దీంతో బంతి ఐసీసీ కోర్టుకు

మిగతా 2

## మంత్రి సురేఖకి కోర్టు షాక్ !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ మంత్రి కొండ సురేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై అక్కినేని నాగార్జున న్యాయ పోరాటం చేస్తున్న విషయం తెల్సిందే. సురేఖపై నాగార్జున పరువు నష్టం దావా దాఖలు చేశారు. నాంపల్లి కోర్టులో ఈ కేసుకు సంబంధించిన వాదనలు ఇరు వైపుల వినిపిస్తున్నారు. ఈ కేసు ముందుకు వెళ్లాలంటే మంత్రి కొండ సురేఖ స్వయంగా కోర్టుకు హాజరు కావాల్సిందిగా సమన్లు జారీ చేయడం జరిగింది. కోర్టు సమన్లు జారీ కావడంతో డిసెంబర్ 12వ తారీకు మంత్రి కోర్టుకు హాజరు కావాల్సి ఉంది. వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆమె తరపు లాయర్ కోరినా కోర్టు తీరస్కరిస్తూ సురేఖ కి షాక్ ఇవ్వడం జరిగింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో అక్కినేని నాగార్జున, నాగ చైతన్య,

మిగతా 2



# స్మగ్లింగ్‌కు అడ్డా కాకినాడ పోర్టు

- అధికారుల నిర్లక్ష్యంతో దేశభద్రతకు తీవ్ర ముప్పు
- మొత్తం నెట్ వర్క్‌ను బ్రేక్‌డౌన్ చేస్తాం
- పీడీఎస్ బియ్యంతో ఉన్న షిప్ సీజ్ చేయండి
- కాకినాడ పోర్టులో పట్టుబడిన అక్రమ రేషన్ బియ్యం
- అధికారుల నిర్లక్ష్యంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగ్రహం

**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** 'కాకినాడ పోర్టును స్మగ్లింగ్ కు అడ్డాగా మార్చేశారు. ఇక్కడ నుంచి ఇంత భారీగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నార'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. తీర ప్రాంతంలో అక్రమ రవాణా విషయంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందితే అది దేశ భద్రతకే భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 'పోర్టు నుంచి ఇంత పెద్ద ఎత్తున రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నప్పుడు... భవిష్యత్తులో పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు అక్రమ రవాణా దిగుమతి కావని గ్యారంటీ ఏంటి? ఈ అక్రమ మార్గాల్లో కసబ్ వంటి ఉగ్రవాదులు వచ్చే ప్రమాదం ఉండదా?' అని అధికారులను నిలదీశారు. కాకినాడ పోర్టు నుంచి జరుగుతున్న అక్రమ రవాణా కార్యకలాపాలపై కేంద్రం, దర్యాప్తు సంస్థల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. శుక్రవారం కాకినాడ యాంకరేజ్ పోర్టులో రేషన్ బియ్యంతో పట్టుబడిన స్టెల్లా ఎల్ నౌక వద్దకు రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రితో శ్రీ నాదెండ్ల మనోహర్ గారితో కలిసి

మిగతా 2

## అమరావతి రాజధాని ఎవరూ కదల్చకుండా బాబు మాస్టర్ ప్లాన్



**అమరావతి విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీకి రాజధాని ఏది అంటే ఏమో అనేలా ఉండేది గత అయిదేళ్ల వైసీపీ ఏలుబడిలో పరిస్థితి. ఇలా ఎందుకు అంటే మూడు రాజధానులు అంటూ నాడు వైసీపీ ప్రభుత్వం చేసిన రాజకీయ విన్యాసం ఆ రేంజిలో ఉంది మరి అంటారు. ఆఖరికి రాజధాని ఏపీకి ఉందా లేదా అన్నది కూడా అర్థం కాకుండా పోయింది. అదొక జోక్ గా కూడా అంతా చెప్పుకునే విషాదంగా మారింది. నిజానికి ఎంతో చరిత్ర కలిగిన ఏపీకి రాజధాని లేకపోవడం దాని మీద కామెంట్స్ అన్నీ అయిదు కోట్ల ఏపీ జనాలను విపరీతంగా బాధించాయి. ఇది విభజన కంటే కూడా అతి పెద్ద గాయంగా మనసులను కలచివేసింది. అందుకే 2024లో వైసీపీకి దిమ్మదిరిగేలా తీర్పు ఇచ్చారు. కూటమికి చరిత్రలో నిలిచిపోయేలా 164 సీట్లను కట్టబెట్టి ఏలుకోమని భారీ చాన్స్ ఇచ్చారు. ఇదిలా ఉంటే 2014లో విభజన ఏపీలో తొలిసారి సీఎం గా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు చాలా దూరదృష్టిలో అమరావతి రాజధాని నిర్మాణానికి తలపెట్టారు. ప్రపంచ రాజధానిగా చేయాలని అనుకున్నారు. గొప్ప గొప్ప డిజైన్లు

మిగతా 2

## ఒట్టేసి మరీ జగనన్నను ఒదలను

### విజయవాడ పాదయాత్రలో షర్మిల




**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** జగన్ కి టీడీపీ జనసేన బీజేపీ కూటమి కంటే ఎక్కువగా కాంగ్రెస్ నుంచి అది కూడా పీసీసీ చీఫ్ షర్మిల నుంచే ఎటాక్ కనిపిస్తోంది. జగన్ మీద అదానీ నుంచి ముడుపులు తీసుకున్నారు అన్న ఆరోపణలు ఏపీలో అన్ని రాజకీయ పక్షాలు చేశాయి. అయితే షర్మిల మాత్రం ఈ ఇష్యూని జగన్ ని ఏ మాత్రం ఒదిలిపెట్టడం లేదు. విజయవాడలో పాదయాత్ర చేశారు, గవర్నర్ ని కలసి మరీ జగన్ ఆనాడు చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయమని డిమాండ్ చేశారు. ఇక అదానీ

మిగతా 2

## రోజువారీగా 20 వేల మెట్రిక్ టన్నులు ఇసుక తవ్వకాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 29: డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ ల ద్వా రా రోజువారీగా 20 వేల మెట్రిక్ టన్నులు ఇసుక తవ్వకాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఇసుక రీచ్ ల వారీగా ఇసుక తవ్వకాలు పై సమీక్షించారు. కపిలేశ్వరపురం తాటిపూడి

మిగతా 2

## వికసించని పద్మం

### వాసిరెడ్డి విలవిల.. !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:** రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చీఫ్, వైసీపీ మాజీ నాయకురాలు వాసిరెడ్డి పద్మ రాజకీయం ఇక, ముగిసినట్టేనా? ఆమె వైసీపీ నుంచి బయటకు వచ్చి రెండు మాసాలు అవుతోంది. కానీ, ఇప్పటి వరకు ఆమె ఏ పార్టీలో చేరతరాన్న విషయం స్పష్టంకాలేదు. తొలి నాళ్లలో జనసేనలో తీర్థం పుచ్చుకుంటారని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. ఆ తర్వాత.. కాదు కాదు.. టీడీపీలోకి జంప్ చేస్తారని అన్నారు. కానీ, రెండు పార్టీల్లో నూ ఆమె గురించి చర్చ కానీ, ఊసు కానీ వినిపించడం లేదు. ఇక, వైసీపీ నుంచి బయటకు రావడం వరకు ఓకే. ఎవరైనా రావొచ్చు.. వారికి స్వేచ్ఛ ఉంది. రాజకీయంగా ఎలాంటి పదవులు అయినా చేపట్టవచ్చు. దీనిని ఎవరూ కాదనరు. కానీ, వస్తూ వస్తూ.. సదరు పార్టీని యాగీ చేయడం, అధినేతపైనే తీవ్ర విమర్శలు చేయడం.. ఆయనను రోడ్డుకు లాగడం వంటివి చేస్తే.. ముందు భవితవ్యంకష్టమే అవుతుంది. రఘురామకృష్ణరాజుకు దక్కినట్టుగా పదవులు అందరికీ దక్కవు. రఘురామకు డిప్యూటీ స్పీకర్

మిగతా 2

## రామ్మూర్తినాయుడు పెద్దకార్యం సందర్భంగా స్వర్ణాంధ్ర అన్నదానం




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్ణాంధ్ర సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నారా రామ్మూర్తినాయుడు పెద్ద కార్యాన్ని పురస్కరించుకొని రాజమండ్రి నగరంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.స్వర్ణాంధ్ర

మిగతా 2

## ఉప ముఖ్యమంత్రి పవన్‌కు బత్తుల ఘన స్వాగతం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీరాజ్ శాఖ మాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కు రాజానగరం శాసనసభ్యులు రామకృష్ణ ఘన

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ప్రమాదంలో దేశ సమగ్రత

మణిపూర్‌లో కొనసాగుతున్న హింసలో తాజాగా మరో ఏడుగురు మృతి చెందడమే కాకుండా పరిస్థితి మరింత దిగజారింది. ఇటీవలి కాలంలో, కేంద్ర భద్రతా బలగాలు 11 మంది కుకీలను కాల్చి చంపినందుకు ప్రతీకారంగా జిరిబామ్ నుండి ఎనిమిది నెలల వయసున్న చిన్నారులు, రెండున్నరేళ్ల పిల్లలతో సహా ఆరుగురు మెయితీలను అపహరించారు. పోలీసుల కాల్పుల్లో మరో మెయితీ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఒకవైపు హత్యల పరంపర కొనసాగుతుండగానే మంత్రులు, రాజకీయ పార్టీల నేతల ఇళ్లు, కార్యాలయాలు తగలబడుతున్నాయి. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ కుటుంబ సభ్యుల నివాసంపైనా దాడి జరిగింది. క్యాబినెట్ మంత్రులు తొంగం బిశ్వజిత్, గోబిందాస్ ఇళ్లకు నిప్పుపెట్టారు. తొమ్మిది మంది బిజెపి ఎమ్మెల్యేలు, ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే సహా 14 మంది ఎమ్మెల్యేల ఇళ్లపై దాడి జరిగింది. ఇంఫాల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌ల బిల్‌బోర్డ్‌లను కూడా మూకలు ధ్వంసం చేశాయి. జిరిబామ్‌లో సి.ఆర్.పి.ఎఫ్ కాల్పుల్లో 11 మంది కుకీలు మరణించిన విషయాన్ని పోలీసులు దాచిపెట్టాలని చూశారు. కానీ పోస్టుమార్టం నివేదిక వాస్తవాన్ని బట్టబయలు చేసింది. రాష్ట్రంలో దాడులు, కాల్పులు నిరంతరం జరుగుతుండటంతో రాజకీయ వాతావరణం కూడా శరవేగంగా దిగజారిపోతోంది. మెయితీ నాయకుడిలా పూర్తిగా పక్షపాత ధోరణిలో వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పట్ల మిత్రపక్షాలు, సొంత ఎమ్మెల్యేలు సైతం విశ్వాసం కోల్పోయే పరిస్థితి నెలకొంది. బిజెపి తర్వాత ఫ్రంట్‌లో అతి పెద్ద భాగస్వామిగా వున్న 'నేషనల్ పీపుల్స్ పార్టీ' ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ% ఏడుగురు ఎమ్మెల్యేలతో కూడిన ఎన్‌పిపి తన మద్దతు ఉపసంహరించుకుంది. ప్రభుత్వానికి ముప్పు లేకపోయినప్పటికీ బీరేన్ సింగ్ ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ రోజురోజుకు తగ్గుతోందని తెలుస్తోంది. ఇద్దరు ఎమ్మెల్యేలు వున్న 'కుకీ పీపుల్స్ ఫ్రంట్' మద్దతు ఉపసంహరించుకున్న ఏడాది తర్వాత మరో పార్టీ కూడా అదే బాటలో నడిచింది. ఇదిలా వుండగా ఎన్‌పిపి నేత, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా మణిపూర్ ముఖ్యమంత్రిని మార్చాలని పట్టుబడుతున్నారు. మణిపూర్ ఘటనను ఈశాన్య రాష్ట్రాలు ఎలా చూస్తున్నాయనడానికిదొక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ జిరిబామ్ నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శితో సహా ఎనిమిది మంది రాజీనామా చేశారు. గత నెలలో స్పీకర్ సత్యవ్రత్ సింగ్,



విద్యాశాఖ మంత్రి విశ్వజిత్ సింగ్ సహా 19 మంది బిజెపి ఎమ్మెల్యేలు బీరేన్ సింగ్‌ను మార్చాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. ఇంఫాల్‌లో సాధారణ పరిస్థితులు వున్నాయో లేవో నిర్ధారించుకోవడానికి మంగళవారం తన నివాసంలో ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ఎన్‌డిఎ సమావేశం నుండి 11 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## ఏం జరుగుతోంది

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 145 సీట్ల సంఖ్యా బలం బీజేపీకి లేదు. 149 సీట్లల్లో పోటీ చేసి 132 చోట్ల గెలిచిందీ పార్టీ. షిండే వర్గం శివసేన 81 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టగా 57 మంది గెలుపొందారు. అజిత్ వర్గానికి చెందిన ఎన్సీపీ మొత్తం 59 స్థానాల్లో పోటీ చేయగా 41 సీట్లు ఈ పార్టీ ఖాతాలో పడ్డాయి. "ఉద్ధవ్‌కు ఎదురుదెబ్బ – మహారాష్ట్రలో మహాయుతి మ్యాజిక్..!!" ఫడ్నవిస్‌కే పట్టం.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే మిత్రపార్టీల మద్దతు తప్పనసరి కావడంతో ముఖ్యమంత్రి పదవి కోసం శివసేన భీష్మించింది. బీజేపీ అధిష్ఠానం మాత్రం ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వైపే మొగ్గు చూపుతోంది. ఎట్టి పరిస్థితుల్లో ఈ దఫా సీఎం పదవి తమ పార్టీకే దక్కాలనే పట్టుదలతో ఉంది బీజేపీ. అమిత్ షా చర్చలు.. "జూనియర్ షిండే ఎంట్రీ: డిప్యూటీ సీఎంగా ఏక్‌నాథ్ కొడుకు– బేరసారాలు" ఈ పరిస్థితుల మధ్య బీజేపీ అధిష్ఠానం ముఖ్యమంత్ర అభ్యర్థి ఖరారుపై ఈ ముగ్గురు నేతలు– ఏక్‌నాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్‌లను ఢిల్లీకి పిలిపించుకుంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వారితో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. గురువారం అర్ధరాత్రి వరకూ ఈ చర్చలు సాగాయి. స్వగ్రామానికి ప్రయాణం.. అంతా సవ్యంగా సాగుతోందనుకుంటోన్న ఈ దశలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మరోసారి బీజేపీకి షాకిచ్చారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేయడానికి ఇంకాస్సేపట్లో జరగాల్సిన మహాయుతి కూటమి భేటీకి దూరం అయ్యారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా హుటాహుటిన సతారా జిల్లాలోని తన స్వగ్రామానికి బయలుదేరి వెళ్లారు. ఫలితంగా ఈ సమావేశం రద్దయింది. ససేమిరా.. ఇంకాస్సేపట్లో మహాయుటి భేటీ జరగాల్సి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నట్టుండి షిండే తన స్వగ్రామానికి ప్రయాణం కట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. దేవేంద్ర ఫడ్నవిస్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసుకోవడానికి ఆయన ఎంత మాత్రం కూడా సుముఖంగా లేరనే విషయం దీనితో మరోమారు స్పష్టమైనట్టయింది. ముఖ్యమంత్రి ఫడ్నవిస్ సారథ్యంలో ఏర్పడబోయే మహాయుటి సర్కార్‌లో ఉప ముఖ్యమంత్రి హోదాలో పని చేయడానికి షిండే ఇష్టపడట్లేదని, తామెవ్వరం కూడా అందుకు అంగీకరించట్లేదని శివసేన శాసన సభ్యుడు సంజయ్ శిర్సత్ తేల్చి చెప్పారు. సీఎంగా మినహా మరే పదవిని కోరుకోవట్లేదని స్పష్టం చేశారు. హోం సైతం బీజేపీకే.. అమిత్ షా వద్ద జరిగిన భేటీలో కీలకమైన హోం మంత్రిత్వ శాఖపై కూడా ఎలాంటి హామీ లభించలేదు షిండేకు. ఈ పోర్ట్ ఫోలియో కూడా తమ వద్దే ఉంటుందని తేల్చి చెప్పారాయన. కావాలంటే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఇస్తామని, అజిత్ పవార్‌కు ఆర్థిక శాఖ కేటాయిస్తామని వివరించినట్లు తెలుస్తోంది.

## రాజకీయ పార్టీ

చేరింది. మూడు మార్గాలు.. పాకిస్థాన్ 1996 తర్వాత ఇంతవరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టోర్నీకి ఆతిథ్యం ఇవ్వలేదు. 1996లోనూ భారత్–శ్రీలంకతో కలిసి వన్డే ప్రపంచ కప్ నిర్వహించింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే ఐసీసీ టోర్నీ (చాంపియన్స్ ట్రోఫీ)కి ఆతిథ్యం ఇస్తోంది. కాకపోతే భారత్ రానంటుండడంతో ఐసీసీ మూడు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోంది. హైబ్రిడ్ విధానంలో మెజారిటీ మ్యాచ్ లను పాక్ లో.. భారత్ మ్యాచ్ లను తటస్థ వేదికకు తరలించనుంది. దీనికి పాకిస్థాన్ ఒప్పుకోకుంటే.. ట్రోఫీ మొత్తాన్ని పాక్ బయట నిర్వహించాలన్న ఆలోచనలో ఉంది. అయితే, ఆతిథ్య హక్కులు మాత్రం పాక్ దగ్గరే ఉంటాయి. భారత్ ను తప్పించి పాక్ లోనే టోర్నీ నిర్వహించాలన్నది మరో ఆలోచన. అయితే, ఇది ఆర్థికంగా భారీ నష్టం చేకూరుస్తుంది కాబట్టి ఐసీసీ ఆ ఆలోచనే చేయదు. అవకాశం ఇచ్చిన ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ లో 2009లో శ్రీలంక జట్టుపై ఉగ్రవాదుల కాల్పులు జరిగాయి. సమరవీర వంటి క్రీడాకారులు గాయపడ్డారు. దీంతో కొన్నేళ్ల పాటు ఏ జట్టు కూడా ఆ దేశంలో పర్యటించలేదు. ఇలాంటి సమయంలో ఐదారేళ్లుగా సిరీస్ లు జరుగుతున్నాయి. కాగా భారత్ ముంబై దాడుల అనంతరం పాకిస్థాన్ తో ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలను నిలిపివేసింది. కేవలం ఐసీసీ టోర్నీల్లోనే ఆడుతోంది. ఇప్పుడు ఐసీసీ టోర్నీనే పాకిస్థాన్ లో జరుగుతోంది. దీనికి భారత్ అభ్యంతరాలు అలా ఉంటే.. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో రాజకీయ ఆందోళనలు జరుగుతున్నాయి. పాక్ కు వన్డే ప్రపంచ కప్ అందించిన, ప్రపంచ క్రికెట్ లో ఉత్తమ ఆల్ రౌండర్, కెప్టెన్ అయిన మాజీ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ పార్టీ ఈ ఆందోళనలు చేస్తుండడం గమనార్హం. ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు తమ నాయకుడు విడుదల కోరుతూ ఇస్లామాబాద్ లో పెద్దఎత్తున ఆందోళనలకు దిగుతున్నారు. ఈ దెబ్బతో శ్రీలంక–ఎ జట్టు పాకిస్థాన్ పర్యటనను కుదించుకుంది. దీంతో ఐసీసీ భేటీలో మెజారిటీ సభ్యులు ఛాంపియన్స్ ట్రోఫీని తరలించాలని భావిస్తే పాక్ కు భంగపాటు తప్పకపోవచ్చు. మొదటి ప్రత్యామ్నాయానికి భారత్, ఐసీసీ మొగ్గు చూపుతుండగా.. పాక్ మాత్రం కుదరదంటోంది. రెండో ప్రత్యామ్నాయాన్ని ఐసీసీ తీవ్రంగా పరిశీలిస్తున్నది. అంటే.. ఒక క్రికెటర్ పెట్టిన పార్టీ.. క్రికెట్ టోర్నీ (పరోక్షంగా) తరలిపోవడానికి కారణం అవుతోంది అన్నమాట.

## కోర్టు షాక్!

సమంతలపై మంత్రి కొండ సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. దాంతో మంత్రి కొండ సురేఖ పై నాగార్జున పరువు నష్టం దావా వేశారు. ఇప్పటికే కేటీఆర్, నాగార్జున కోర్టుకు హాజరు అయ్యి తమ వాంగ్మూలంను రికార్డ్ చేయడం జరిగింది. గత కొన్ని రోజులుగా మంత్రి హాజరుకు సంబంధించిన చర్చ జరుగుతోంది. కోర్టు మంత్రి వ్యక్తిగత హాజరు మినహాయింపును కొట్టివేస్తూ తప్పని సరిగా కోర్టుకు హాజరు కావాల్సిందే అంటూ ఆదేశించడం జరిగింది. డిసెంబర్ 12న కోర్టుకు మంత్రి హాజరు కావాల్సి ఉండగా ఆమె నుంచి ఎలాంటి స్పందన వస్తుందో అనేది చూడాలి. కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కాకుంటే మంత్రి సురేఖ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి కోర్టును నాగార్జున కోరడం జరిగింది. నాగార్జున పిటీషన్‌ను పరిగణలోకి తీసుకున్న నాంపల్లి కోర్టు వ్యక్తిగతంగా సురేఖ హాజరు కావాలంటూ సమన్లు జారీ చేయడం జరిగింది. సురేఖపై ఎందుకు క్రిమినల్ చర్యలు తీసుకోకూడదు చెప్పాలి అంటూ నాగార్జున తరపు లాయర్ వాదనలు వినిపించారు. అయితే ఇప్పటికే సురేఖ తన వ్యాఖ్యలపై ఎక్స్ ద్వారా క్షమాపణలు చెప్పారని, మీడియా ముందు కూడా ఆమె తన వ్యాఖ్యలు ఎవరికి అయినా ఇబ్బందిని కలిగించి ఉంటే క్షమించాలని కోరారు అంటూ ఆమె తరపు లాయర్ కోర్టుకు తెలియజేయడం జరిగింది. ఒక వైపు అక్కినేని ఫ్యామిలీ నాంపల్లి కోర్టులో పరువు నష్టం దావా పిటీషన్ కారణంగా వార్తల్లో ఉంది. మరోవైపు అక్కినేని ఫ్యామిలీ మొత్తం నాగ చైతన్య, శోభిత పెళ్లి హడావిడిలో ఉంది. ఇటీవలే నాగార్జున, శోభిత యొక్క మంగళ స్థానాలు జరిగాయి. హల్దీ వేడుక వైభవంగా జరిగిందని సోషల్ మీడియాలో షేర్ అవుతున్న ఫోటోలు, వీడియోలను చూస్తే అర్థం అవుతుంది. నాగ చైతన్య గతంలో సమంతను వివాహం చేసుకుని విడాకులు తీసుకోవడం జరిగింది. బాలీవుడ్ సినిమాలో పాటు సౌత్‌లోనూ నటించి మెప్పించిన శోభిత దూళిపాళతో చైతూ వివాహం డిసెంబర్ 4న అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో జరగబోతున్న విషయం తెల్సిందే.

## కాకినాడ పోర్టు

ప్రత్యేక బోట్‌లో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "కాకినాడ పోర్టు అంటే స్మగ్లర్లకు స్వర్గధామంగా మారిపోయింది. బియ్యం అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి అని చెబుతున్నా క్షేత్ర స్థాయి అధికారులకి ఇంకా మెతగ్గా ఉంటున్నారు. స్మగింగ్ చేసేవాడు ఒక్క బియ్యంతో ఆగడు. మత్తు పదార్థాలు, పేలుడు పదార్థాలను కూడా స్మగ్లింగ్ చేస్తాడు. రాజకీయ ఒత్తిళ్లు అని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే అది దేశ భద్రతకే పెనుముప్పు గా మారుతుంది.

**ప్రతిసారీ ప్రజా ప్రతినిధులు వచ్చి ఆపాలా..? :**

కాకినాడ చుట్టు పక్కల చాలా జాతీయ సంస్థలు, పెద్ద పెద్ద కంపెనీలు ఉన్నాయి. అక్రమ రవాణా మార్గాల్లో ప్రమాదకర శక్తులు వస్తే ఆయా సంస్థలు, కంపెనీల రక్షణకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితులు ఉంటే ఉగ్రవాదులను రెడ్ కార్పెట్ వేసి పిలిచినట్లే. ప్రతిసారీ ప్రజాప్రతినిధులు వస్తేనే బియ్యం అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటారా..? రేషన్ బియ్యం మాఫియా వెనుక ఉన్న బోటు ఓనర్లు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులు, దీని వెనకున్న శక్తులపై కేసులు నమోదు చేయండి. దీని వెనుక ఉన్నది ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలి.

**కాకినాడ పోర్టును స్మగ్లింగ్ హబ్ గా మార్చేశారు :** కాకినాడ పోర్టును స్మగ్లింగ్ కు అడ్డాగా మార్చేశారు. పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని కొంత మంది అక్రమార్కులు స్మగ్లింగ్ చేస్తూ కోట్లు కూడబెడుతున్నారు. రేషన్ మాఫియా వెనుక ఎవరున్నా వదిలిపెట్టం. మొత్తం నెట్ వర్క్‌ను బ్రేక్ డౌన్ చేస్తాం. రేషన్ బియ్యం పేదప్రజలకు మాత్రమే అందాలి. ప్రైవేట్ పోర్టు అయితే ఏదైనా చేయవచ్చు అనుకుంటున్నారేమో? కూటమి పాలనలో అటువంటివి కుదరవు. నేను వస్తున్నాను అంటే ఎస్పీ సెలవు మీద వెళ్లిపోయారు. రేషన్ బియ్యం ఒక్కటే ఇక్కడ స్మగ్లింగ్ జరుగుతుందో... ఇంకేదైనా జరుగుతున్నాయో ఎవరికి తెలుసు? ఇక్కడ నుంచి ఎంత గంజాయ్ బయటకు వెళ్తుందో ఎవరికి తెలుసు? అక్రమార్కులపై స్థానిక ప్రజాప్రతినిధులు కూడా దృష్టి సారించాలి. షిప్ సీజ్ చేసి... దీని వెనుక ఉన్నదెవరు నివేదిక ఇవ్వాల"ని అధికారులను ఆదేశించారు.

## బాబు మాస్టర్ ప్లాన్

వేయించారు. నవ నగరాల నిర్మాణం అని కూడా ప్రతిపాదించారు. పేరెన్నిక గన్న ప్రఖ్యాత సంస్థలను అమరావతి రాజధానికి రప్పించి పెట్టుబడులు పెట్టించారు. వారికి భూ కేటాయింపులు చేశారు. అన్నీ అనుకున్నట్లుగా జరిగే ఈ పాటికి అమరావతి ఒక రూపునకూ షేపునకూ వచ్చేది అని అంటున్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని కదపాలని చూసింది అన్న విమర్శలు ఎదుర్కొంది. అమరావతిని ఏమీ చేయడం లేదు అది శాసన రాజధానిగా ఉంటుందని వైసీపీ చెప్పినా అక్కడ తట్టెడు మట్టి వేసి ఏదైనా అభివృద్ధి పని తలపెట్టకపోవడంతో పాటు విశాఖను ఎగ్జిక్యూటివ్ కేపిటల్ అంటూ ప్రచారం చేయడం తో కథ రివర్స్ అయింది. పోనీ విశాఖలో ఎజ్జిక్యూటివ్ క్యాపిటల్ అయినా చేశారా అంటే అదీ లేదు. కర్నూల్ కి హై కోర్టు అన్నారు కానీ అక్కడ కూడా ఏమీ జరగలేదు. ఇలా మూడు ప్రాంతాల ప్రజల మనోభావాలతో వైసీపీ రాజకీయం చేసిందని ప్రత్యర్థి పార్టీలు చేసిన ప్రచారమే జనాగ్రహానికి కారణం కూడా అయింది. మొత్తానికి వైసీపీని ఘోరంగా మూడు ప్రాంతాలలోనూ ఓడించేశారు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన తొలి ప్రాధాన్యత అమరావతి మీదనే ఉంచింది. అమరావతిలో గత అయిదేళ్ళలో అభివృద్ధి కానరాక అడవి మాదిరిగా అంతా తయారైంది. దాంతో జంగిల్ క్లియరెన్స్ కి అంతా సిద్ధం చేసింది. ఆ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. మరో వైపు చూస్తే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడవసారి అధికారంలోకి రావడంలో కీలకమైన పాత్ర పోషించిన టీడీపీ తన పలుకుబడిని ఈ విధంగా వాడుకుని అమరావతికి ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల నిధులను మంజూరు చేయించుకుంది. మరో వైపు వివిధ ఏజెన్సీల ద్వారా ఇంకో 12 వేల కోట్ల రూపాయలను కూడా నిధులను సేకరిస్తోంది. దాదాపుగా ముప్పయి వేల కోట్ల రూపాయల నిధులతో అమరావతి రాజధానిని 2027 నాటికల్లా ఒక షేప్ కు తీసుకురావాలని టీడీపీ కూటమి తలపోస్తోంది. ఇవన్నీ ఇలా ఉంటే అమరావతి రాజధాని అని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ అయితే ఇప్పటిరాకా రిలీజ్ చేయలేదు. దాని మీద విశాఖకు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి ఒకరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. ఇక కూటమి ప్రభుత్వం కూడా ఈ విషయంలో అప్రమత్తంగానే ఉంది. అమరావతి ఏపీకి రాజధని అని గెజిట్ నోటిఫికేషన్ తెచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కూడా ఉన్నందువల్ల బీజేపీ చెవిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయం వేశారు అని అంటున్నారు. దానికి కేంద్ర పెద్దలు కూడా సానుకూలంగా స్పందించారు అని అంటున్నారు. డిసెంబర్ నెలాఖరులోగా అమరావతి ఏపీకి రాజధాని అని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తుంది. అదే కనుక జరిగితే అమరావతికి అదే అతి పెద్ద రాజముద్ర గా ఉంటుంది అని అంటున్నారు. అమరావతి రాజధానిని ఇక మీద ఎవరు అధికారంలోకి వచ్చినా కదిపేందుకు వీలు ఉండదని అంటున్నారు. ఆ విధంగా గట్టి బిగింపులతోనే కూటమి ప్రభుత్వం అమరావతిని ఏపీకి శాశ్వత రజాధానిగా చేయబోతోంది. దాని వల్ల పెట్టుబడులు పెట్టే వారికి పరిశ్రమలు స్థాపించేవారికి కూడా పూర్తి స్థాయిలో నమ్మకం వస్తుందని అంటున్నారు. ఒక్క గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ అయితే చాలు అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని అంటున్నారు. మొత్తానికి వైసీపీ నినాదం అయిన మూడు రాజధానుల ముచ్చట చరిత్రలోనే కలసిపోతుంది అని అంటున్నారు అమరావతి ఏపీకి ఎప్పటికీ శాశ్వత రాజధానిగా ఉండబోతోంది అని అంటున్నారు. దాంతో ఎవరికీ ఏ డౌట్లూ లేకుండా కేంద్రం రాజముద్ర వేయనుంది అని అంటున్నారు.

## ఒదలను

ముడుపులు తీసుకోలేదని జగన్ తన బిడ్డల మీద ప్రమాణం చేయాలని రెండు రోజుల క్రితం డిమాండ్ చేసిన షర్మిల జగన్ సుదీర్ఘమైన ప్రెస్ మీట్ పెట్టి మరీ అదానీ నుంచి ముడుపులు తీసుకోలేదని క్లారిఫికేషన్ ఇచ్చినా వదలేట్టు లేరు అంటున్నారు ఈసారి ఆమె బైబిల్ మీద జగన్ ని ప్రమాణం చేయమని కొత్త డిమాండ్ పెట్టారు. అదానీ నుంచి ముడుపులు తీసుకోకపోతే బైబిల్ మీద ఒట్టేసి చెప్పరాదా జగనన్నా అంటూ పొడవాటి ట్వీటేసి మరీ రెచ్చగొడుతున్నారు అంతేనా జగన్ కి అబద్ధాలు అందంగా ఆడడంతో ఆస్కార్ అవార్డు ఇవ్వాలని కూడా చెల్లెమ్మ ఎకసెక్కమాడారు. తాను చేసిన మంచి పనికి జగన్ శాలువాలు సన్మానాలు అవార్డులు అందుకునే ముందు తాను వేసే కొన్ని ప్రశ్నలకు జవాబు చెప్పాలని కూడా ఆమె డిమాండ్ చేశారు. సెకీ నుంచి కారు చవకగా విద్యుతు ని ఏపీకి కొనుగోలు చేశామని చెప్పిన జగన్ 2021 మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, ఏపీకి రూ 2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అని సూటిగా ప్రశ్నించారు. అదే అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటేఅదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా జగన్ననా అని ప్రశ్నతో గుచ్చేసారు ఇక అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుండా ఉంటే ఏపీలో జగన్ ఆగమేఘాల మీద ఒప్పందానికి ముందుకు వచ్చినందుకు అవార్డులు ఇవ్వాలా అని నిలదీశారు. ఇక ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. అంతే కాదు రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు జగన్ అని ఆమె గద్దించారు. ఇక ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా జగనన్నా అని లాజిక్ పాయింట్ నే తీశారు. ఇక అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన రిపోర్ట్ లో నాపేరు ఎక్కడుందని బుకాయించే జగన్ కి ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్ అంటే ఆనాడు తమరు కారా అని చెల్లెమ్మ నిలదీశారు. మీరు అవినీతి చేశారని చెప్పింది మేము కాదు. అమెరికా అధికారిక దర్యాప్తు సంస్థలు అని ఆమె గుర్తు చేశారు. ఎఫ్బీఐ, ఎసీసీ వంటి సంస్థలు జరిగిన అవినీతి మీద స్వయంగా రిపోర్ట్ ఇచ్చాయని షర్మిల గుర్తు ఏశారు నిజంగా అదానీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి లేకుంటే, అదానీతో రహస్య ఒప్పందాలు జరగకుంటే బైబిల్ మీద ప్రమాణం చేయండని షర్మిల సవాల్ చేశారు. . దమ్ముంటే జగన్మోహన్ ఈ సవాల్‌ను స్వీకరించాలని అని షర్మిల ట్వీట్ చేశారు. మొత్తానికి షర్మిల ఏపీలో ఏ రాజకీయ పక్షం ఇవ్వనంత స్ట్రాంగ్ డోస్ ని జగన్ కి ఇచ్చేశారు. మరి చెల్లెమ్మ ఒట్టు సవాల్ ని జగన్ స్వీకరిస్తారా లేక గట్టు మీద తీసి పెడతారా అనంది చూడాల్సి ఉంది.

## వికసించని పద్మం

పదవి వచ్చిందంటే దీనికి బలమైన కారణం ఉంది. వైసీపీ హయాంలో రఘురామ వేదింపులకు గురయ్యారని, పోలీసులు ఆయనను ఎంపీ అని కూడా చూడ కుండా కొట్టారన్న సానుభూతి పెల్లుబకడంతోపాటు.. ఆయన మాటకారి, పైగా నెటిజన్లు వేలాదిగా ఆయన ను ఫాలో అవుతున్నారు. సో..ఆయనకు పదవిఇవ్వడం ద్వారా..ఆ సానుభూతిని సొంతం చేసుకునే అవకాశం ఉంది. కాబట్టిరఘురామ లైవ్‌లో ఉన్నారు. ఇదే పరిస్థితి ఇతర నాయకులకు ఉంటుందని ఊహించ లేం. అందుకే చాలా మంది వైసీపీ నుంచి బయటకు వచ్చినా.. కీలక పదవులు, పోస్టులు దక్కించుకోలేక పోయారు. వాసిరెడ్డి విషయానికి వస్తే.. ప్రస్తుతం టీడీపీలో బలమైన నాయకురాలిగా ఉన్న ఓ వ్యక్తి.. వాసిరెడ్డిని పార్టీలో చేర్చుకునేందుకు అడ్డు పడుతున్నారన్నది ప్రధాన చర్చ. నారా లోకేష్ సహా చంద్రబాబు వద్ద ఈ నాయకురాలికి ఉన్న పలుకుబడి కారణంగా వాసిరెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేక పోతున్నారు. ఇక, జనసేనలోకి చేర్చుకునేందు కూడా పవన్ ఇష్ట పడడం లేదని సమాచారం. కాపు సామాజిక వర్గంతో పార్టీని నింపేస్తే.. ముమ్ముందు ఇబ్బందేనని ఆయన భావిస్తున్నారు. వెరసి.. వాసిరెడ్డికి ఎటు వైపు గ్రీన్ సిగ్నల్ లేకపోవడంతో పద్మ రాజకీయం వికసించడం లేదని అంటున్నారు పరిశీలకులు.

## స్వర్ణాంధ్ర అన్నదానం

సేవా సంస్థ ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక పుష్కర్ ఘాట్, ప్రభుత్వ ఆసుపత్రి, మరియు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణాలలో సుమారు 1000 మందికి ప్రత్యేకంగా తయారు చేయించి అన్నదానం చేశారు. తొలుత రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి రాంబాబు పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనూప్,గుప్త, హరికృష్ణ,హరిప్రసాద్, కొండలరావు,మీరాకుమారి,దివ్య కుమారి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల ఘన స్వాగతం

స్వాగతం పలికారు. శుక్రవారం కాకినాడ జిల్లా పర్యటన నిమిత్తం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇండిగో విమానంలో మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు. మధురపూడి విమానాశ్రయంలో బత్తుల పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాల్వాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పవన్ రోడ్డు మార్గం మీదుగా కాకినాడ బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకాలు నిర్వహించాలి

రీచులలో నీటి ప్రవాహం ఇంకా కొనసాగుతుందని రామచంద్రపురం ఆర్డిఓ డి అఖిల జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తెచ్చారు. నేటి ప్రవాహం తగ్గిన వెంటనే నిర్దేశిత ఆపరేటింగ్ ఏజెన్సీల ద్వారా ఇసుక త్రవ్వకాలు ప్రారంభించాలని ఆదేశించారు. రోజువారీగా ఒక్కొక్క రీచ్ నుండి సుమారుగా 500 మెట్రిక్ టన్నులు ఇసుక త్రవ్వకాలు చేపట్టాలని సూచించారు. నార్కెడుమిల్లి , ఆలమూరు పొడగట్లపల్లి రీచులలో డిసెంబర్ 1 నుండి త్రవ్వకాలు ఆప రేటింగ్ ఏజెన్సీల ద్వారా చేపట్టాలన్నారు. ఆపరేటింగ్ ఏజెన్సీలు తవ్వకాల కొరకు ముందుకు రానిపక్షంలో నోటీసులు జారీ చేస్తూ సంప్రదింపులు జరిపి వివరణ కోరాలని ఆర్డీవోలకు సూచించారు.ఆపరేటింగ్ ఏజెన్సీలకు ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించాలని సూచించారు రీచుల నుండి స్టాక్ యార్డ్ కు, స్టాక్ యార్డ్ నుండి వినియోగదారులకు ఎంత పరిమాణంలో ఇసుక విక్రయించబడుతుందో రోజువారి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. భవన నిర్మాణ రంగాలకు అవసరమైన డిమాండ్కు అనుగుణంగా ఇసుకను సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కపిలేశ్వరపురం 2 నుండి స్థానికంగా వినియోగం కొరకు ఎంత పరిమా ణంలో ఇసుకను తరలిస్తున్నది పంచాయతీ సిబ్బంది పర్యవేక్షించాలని సొంత వినియోగానికి తరలిస్తున్నారా లేదా నిబంధనలకు విరుద్ధంగా మూడో వ్యక్తికి విక్రయిస్తున్నది నిశితంగా గమనించి అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. పట్టా భూములలో ఇసుక ఎంత పరిమాణంలో ఉందో అధికారుల ద్వారా అంచనాలు వేసి ఆ మేరకు ట్రాక్టర్లు ఎడ్ల బండ్లలో తరలించుకు నేందుకు అనుమతులు గ్రామ,సచివాల స్థాయిలో ఇవ్వాలని సూచించారు. పట్టా భూములలో ఇసుక నిల్వలు ఉన్నాయని దరఖాస్తు చేసుకున్న వారికి జియో కోఆర్డినేట్స్ తో డీజీపీఎస్ సర్వే, ఎఫ్ఎల్సి సర్వేలను పూర్తి చేసి అప్రూవల్సు, డిసెంబ ర్ 6వ తేదీ నాటికి తదుపరి పర్యావరణ అను మతులు జారీ చేయాలన్నారు స్థానిక వినియోగదారులు పోస్ట్ ఆడిట్ ద్వారా డెలివరీ సమాచారం అందుతుం దని, సాధారణ, బల్క్ వినియోగదారులకు ఇసుక డిస్పాచ్ అనంతరం సమాచారం జనరేట్ అవుతుందన్నారు. ఇసుక స్థానిక అవసరాలకు వినియోగి స్తున్న తీరును పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, జిల్లా గనులు భూగర్భ శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి, ఆర్డీవోలు డి అఖిల, కే మాధవి, పి శ్రీకర్, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ శంకర్రావు, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్సీ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి ఆర్ అండ్ బి ఎస్ ఇ .బి రాము, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, రియాల్టీ ఇన్స్పెక్టర్ టీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

### తాళ్లూరు నిర్వాసిత జీవితాలతో ఆడుకుంటున్నది

## అధికారులా లేక కాంట్రాక్ట్ రా?

**దేవిపట్నం, విశ్వం వాయిస్ :** రంపచోడవరం డివిజన్ లోని దేవిపట్నం మండలంలో ముంపు నిర్వాసితులు ఐన తాళ్లూరు గ్రామస్తులు ఐఏఎస్,ఐపీఎస్ ల మాట నమ్మి గ్రామం కాళి సేయడమే వారు సేసిన తప్పా? రాజకీయ నాయకులు హామీలను మర్చిపోతారని తెలుసు కానీ, కలెక్టర్ లు, సబ్ కలెక్టర్లు కూడా అదే పరిస్థితా ఆరు





నెలల క్రితం తాళ్లూరు వెళ్లి ఇచ్చిన హామీలేంటి. పదుల సంఖ్య లో అధిరులు వస్తున్నారు వెళ్తున్నారు కానీ మా జీవితాలు మాత్రం నాశనం అవుతున్నాయి అని గ్రామస్థులు వివరిస్తున్నారు...నాకు అన్యాయం జరిగింది అని వెళ్తే పట్టించుకోకపోతే న్యాయం కావాలని కోర్టు గడప ఎక్కడం పాపంగా మారింది. తాళ్లూరు గ్రామస్తులు కోర్టుకు వెళ్తారు, వాళ్ళను పట్టించికోకండి, అని కొత్తగా వచ్చిన అధికారులకు సూచనలు. సుమారు 120 ఇళ్ల నిర్మాణం బూడిదలో పోసిన పన్నీరే గా కనిపిస్తుంది..అస్త వ్యాస్తంగా వున్నా ఇల్లు, స్వగ్రామం నుంచి పునారావాసనికి వచ్చేసరికి మోకాళ్ళ లోతులో నీళ్లు బంధం, ల్యాండ్ లెవిలింగ్ చేయకుండా ఇళ్ల నిర్మాణం. వలన చమాఇంపులతో ఇల్లు, పగిలిపోయిన గోడలు గచ్చులు స్లాబ్ లు. కటిక ఎండాకాలంలో కూడా ఊటనిరు ప్రభావం ఎక్కువే. మహిళలు బాత్రూం కి వెళ్లే అవకాశం లేని పరిస్థితి పేరుకు పునరావాస కాలనీ కానీ తాటాకు పాకలే నయం అంటున్న గిరిజనులు. బాత్రూం వాడకమునుపే ఆరు తురాలు ఊట నీరుతో నిండిపోయినవైనం. ఆరుబయట కాలకృత్యాలు తీర్చుకునే పరిస్థితులు. కాంట్రాక్టర్ సాయి గారిని నాలానే ఏయి, డి యి లను అడగగా కాంట్రాక్ట టైమ్ ఐపోయింది మాకు సంబంధం లేదు, అనే సాధనం. ఇప్పుడు నిర్మించిన బాత్రూం లు ఎలాగో పనికిరావు ఊరు చివర ఆడవాళ్లకు, మగవాళ్లకు రెండు



బాత్రూంలు నిర్మిస్తా వాడుకోండి అని సమాధానం. మీరు వెళ్లి అధికారుల మీద వొత్తిడి తీసుకురండి. మళ్ళీ బాత్రూం లు సెంక్షన్ చేస్తారు అని చెప్పటం. సబ్ కలెక్టర్ మేడం వచ్చినరోజు గ్రామస్థులని మాట్లాడనివ్వకుండా చేసి మేడం వెళ్ళగానే ఎవరికి చెప్తారో చెప్పుకోండి ఏం పీకుతారు అని బెదిరింపులతో అమాయక గిరిజనులను భయబ్రాంతులను చేస్తూ చక్రం తిప్పుతున్న అధికారులు, కాంట్రాక్టర్. ప్రతి సామాన్యుడు కల సొంత ఇల్లు పది కాలాలు ఉండాలని కోరిక కానీ రాకముందే కూలిపోయే పరిస్థితి. కాంట్రాక్టర్ సాయి చెప్పే సమాధానం పునరావాసం కట్టి మూడు సంవత్సరాలు అవ్వింది మీరు రాకపోవటం తో పడాయిపోయాయి అనేది సమాధానం ఎంతవరకు సామన్వయం...అసలు పునరావాసం పూర్తిగా నిర్మించక ముందే బిల్లులు ఎలా చెల్లించారు.. ఇందులో అధికారులు అస్తం ఎంతవరకు ఉందో. ప్రభుత్వం ఇచ్చిన బ్లుప్రింట్ ని ఇష్టానుసరం మార్చే




హక్కు విఆర్వో కు వుందా లేటుగా వచ్చారని ఒకరిని వెచ్చించిన ఇల్లును వేరొకరికి ఎలా ఇస్తారు. అల్లూరి జిల్లా కలెక్టర్ గారు అలానే రంపచోడవరం ఐటీడీఏ పి ఓ మరియు సబ్ కలెక్టర్ గారు ప్రత్యేకంగా విజిట్ చేసి నిజ నిజాలు తెలుసుకోవాల్లని నిర్వశితులకు న్యాయం చేయాలనీ జనసేన మండల ఆధ్యక్షుడు గా కోరుతున్నాను. అలానే పునరావాసల్లో జరిగిన ప్రతి అవక తావకాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ద్రుష్టి కి మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ద్రుష్టి కి త్వరలోనే తీసుకు వెళ్తానని చెప్పారు.. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు: సారపు వెంకటరాయుడు గారు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి :కొమరం దొరబాబు గారు, జనసేన మండల సీనియర్ నాయకులు, తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి, సారపు ఉదయ్ కిరణ్, కొండ్ల సురేష్ రెడ్డి, తాళ్లూరి ఉదయ్ కిరణ్ రెడ్డి, పాల్గొన్నారు.

### తప్పిపోయిన తండ్రి కోసం వెదుకులాడుతూ

## ప్రమాదానికి గురైన యువకుడు

### తీవ్రంగా గాయపడిన యువకుడు
### 20 గంటలు శ్రమించి ఆపరేషన్ సక్సస్ చేసిన డాక్టర్స్





క్షతగాత్రుడు సత్తిబాబు ఎక్స్ రే

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇంటినుండి బయటకు వెళ్ళిన తండ్రి రెండు నెలలు అయినా ఇంటికి రాకపోయేసరికి వెదికే ప్రయత్నం లో మండల కేంద్రమైన రాయవరం గ్రామానికి చెందిన యువకుడు యమాలవలస సత్యనారాయణ అలియాస్ సత్తిబాబు బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో నవంబర్ 24 వ తేదీన మోటార్ సైకిల్ అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు,ఈ ప్రమాదంలో తమ అతని ముఖం భాగమంతా తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండడంతో హుటాహుటిన కాకినాడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్యం ప్రారంభించారు,కుటుంబ సభ్యులను వివరాలు కోరగా ప్రమాదంలో సత్యనారాయణ తలకు చాలా తీవ్ర గాయాలు అయ్యాయని ముఖ భాగం ఎముకలు నుజ్జునుజైపోయాయని ముఖం పైన శరీరం విడిపోయి వేలాడిందని,దవడ ఎముకలు విరిగి పోయి పళ్ళు మొత్తం ఊడిపోయాయని,ఛాతి భాగం కుడివైపు,ఎడమ వైపు లో రెండు ఎముకలు విరిగిపోయాయి.దీని కోసం ఇప్పటి వరకూ వైద్యులు నాలుగు ఆపరేషన్ల్ చేసారని ముఖం భాగంలో ఆపరేషన్ కోసం సుమారుగా 20 గంటలు శ్రమించి ఆపరేషన్ చేసారని ఈ వైద్యం నిమిత్తం ఇప్పటి వరకూ సుమారుగా 6 లక్షల రూపాయలు ఖర్చుయ్యాయని తమ ఆర్థిక స్థోమత అంతంత మాత్రమేనని అప్పుచేసి వైద్యం చేపిస్తున్నామని దాతలు సహకరిస్తున్నారని,ఇంకా ఎంత ఖర్చు అవుతుందో తెలియడం లేదని,తమ కుటుంబాన్ని పోషించేవాడు ఇలా ఆసుపత్రి పాలు కావడం వలన ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో కుటుంబం. మా పరిస్థితి అర్థం చేసుకొని దాతలు సహకరించాలని కోరుతున్నారు.

PhonePe
ACCEPTED HERE
Scan & Pay Using PhonePe App
******8999

ఫోన్ పే స్కానర్
(దాతలు సహాయం చేయదలచినవారు)

### 19 చేనేత సహకార సంఘాలకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా

## రుణాలు మంజూరుకు ఆమోదముద్ర

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 29: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 19 చేనేత సహకార సంఘాలకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా క్యాస్ క్రెడిట్ రుణాల మంజూరు కోరుతూ రూ.13 కోట్ల 16 లక్షలు తో రూపొందించిన ప్రతిపాదనలకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులు అనుమతితో ఆమోద ముద్ర వేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లాస్థాయి చేనేత సహకార సంఘాల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి చేనేత సహకార సంఘాల అభివృద్ధి రుణాల కల్పన చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం వంటి పలు విషయాలపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘం ఆర్థిక పరిపుష్టికి రుణ పరపతిని కల్పిస్తూ చేనేత సంఘాల బలోపేతానికి చేనేత రంగాన్ని లాభదాయకంగా మార్చుకుని జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకునే




విధంగా తమ వంతు భాగస్వామ్యం వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. మగ్గాలకు ఆధునిక సాంకేతికతను జోడించి ఉత్పాదకతను మరియు నాణ్యత తోపాటు సమయాన్ని ఆదా చేసుకునే విధంగా సంఘాలకు తోడ్పాటును అందించాలన్నారు. చేనేత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న చేనేత కార్మికులకు సంక్షేమానికి వివిధ దశల్లో అండగా నిలిచి చేనేత వృత్తిని లాభదాయకంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రభుత్వపరంగా భరోసాను కల్పించాలని కమిటీ సభ్యులకు సూచించారు. చేనేత వృత్తిని జీవనాధారంగా చేసుకున్న చేనేత కార్మికులను సామర్థ్యాలను అంచనా వేస్తూ ఆ దిశగా ప్రభుత్వ రాయితీలతో ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 9 మండలాల పరిధిలో 23 సొసైటీలు ఉన్నాయని వీటి అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. పెట్టుబడి వ్యయం, రాబడి, నికర లాభాలను బేరీజు వేస్తూ చేనేత గిట్టుబాటు ధరలు కల్పన కొరకు మార్కెటింగ్ సౌలభ్యం కల్పించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఆధునిక పోకడలను మార్కెట్లో చేనేత వస్త్రాలపై ప్రస్తుతం ఉన్న అభిరుచులను పరిగణనలో తీసుకుని ఆ దిశగా పైలెట్ ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తూ చేనేత రంగ అభివృద్ధికి పాటుపడాలన్నా రు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు కె.పెద్దిరాజు, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణ, వీవర్స్ సర్వీసెస్ సంఘం విజయవాడ ప్రతినిధి నాగేశ్వరరావు, ఆర్డిడి బి ధనుంజయ్, ఆప్కో ప్రతినిధి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఆఫ్రికా దేశాలకు అక్రమంగా

## రేషన్ బియ్యం





**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యంతో వెళ్తున్న ఓ సౌతాఫ్రికా షిప్ ను కాకినాడ జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ పట్టుకున్నారు. షిప్ లో దాదాపు 640 టన్నుల అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ షిప్ ను పరిశీలించేందుకు డిప్యూటీ సీఎం పవన్ తో పాటు మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్ళారు. సౌత్ ఆఫ్రికా షిప్ తో పాటు లాంచీలో వేలాది టన్నుల బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.దీంతో దానిని కూడా పవన్,మనోహర్ లు కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ఎన్ని రకాల కట్టడి చర్యలు చేపట్టినా రేషన్ బియ్యాన్ని ఆఫ్రికన్ దేశాలకు బియ్యం మాఫియా తరలిస్తూనే ఉంది. ముఖ్యంగా కాకినాడ కేంద్రంగా ఈ దందా నడుస్తూనే ఉంది.

**డీప్యూటీ సిఎం పవన్ సీరియస్ :** ఈ బియ్యం తరలింపు వెనుక లవన్ ఇంటర్నేషనల్ ఎక్స్పోర్ట్ సంస్థను గుర్తించారు. పవన్ స్వయంగా రంగంలోకి దిగుతుండడం సంచలనం అవుతోంది. అక్కడికక్కడే దీనిపై అధికారులకు ఆదేశాలు ఇవ్వబోతున్నారు పవన్. దీంతో పవన్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు కాకినాడ పోర్టు నుంచి బియ్యం తరలింపు పై చాలా సందర్భాల్లో మాట్లాడారు పవన్. ఇప్పుడు అధికారిక హోదాలో అక్కడకు వెళ్తున్నారు. దీంతో పవన్ ఎటువంటి ఆదేశాలు ఇవ్వబోతారో అన్న చర్చ నడుస్తోంది.పవన్ కళ్యాణ్ ఢిల్లీ టూర్ ముగించుకుని మంగళగిరి వచ్చిన పవన్ కళ్యాణ్ ఆ వెంటనే దీనిపై దృష్టి సారించారు. శుక్రవారం ఉదయం ఆయన కాకినాడ యాంకరేజ్ పోర్టుకు చేరుకున్నారు. ఆయన వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉన్నారు.

**కొన్నేళ్లుగా కొనసాగుతున్న దందా :** అయితే కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం తరలింపు ఇప్పటిది కాదు. గతం నుంచి కూడా ఈ దందా కొనసాగుతూనే ఉంది. వివిధ జిల్లాల నుంచి రేషన్ బియ్యం రోడ్డు మార్గంలో ఇక్కడికి చేరుకుంటుంది. అనంతరం నౌకల ద్వారా విదేశాలకు తరలిపోతుంది. ముఖ్యంగా ఆఫ్రికన్ దేశాలకు ఈ బియ్యం తరలిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉంది.

### సచివాలయం సిబ్బందితో సామాజిక భద్రత

## పింఛన్లు పంపిణి

### ఒక్కరోజు ముందుగానే డిసెంబర్ నెల పింఛన్ పంపిణి.. ఉదయం 5:30 గంటలకు ప్రారంభం
### సాయంత్రం అయ్యేసరికి 100 శాతం పూర్తి చేయాలి : ఎంపీడీవో కీర్తి స్పందన

**రాయవరం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలో డిశంబర్ నెల వృద్దులకు ఒక రోజు ముందుగానే పించేన్ ఆదిస్తున్న కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు రాయవరం ఎంపీడీవో కీర్తి స్పందన శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. మండలం పరిధిలో వెల్ఫర్ మరియు ఏడ్యూకేషన్ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో ఆయా పరిధిలో మంజూరు అయిన సోమ్మను బ్యాంక్ నుండి విత్ డ్రా చేయాలనీ చూసించారు. సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిలు, పించేన్లు పంపిణి చేయడానికి నియమించిన ఇతర



శాఖలా సిబ్బంది అందరూ ఉదయం 5గంటలకే పంపిణి మొదలుపెట్టాలని, ఒక్కరోజులోనే 100 శాతం పూర్తి చేయాలనీ తెలియజేసారు. పింఛన్లు అధించే ప్రక్రియలో అమౌంట్ అంతా ముందుగానే బండిల్ గా చేసుకొని వున్నాడాలని, పంపిణి చేసేటప్పుడు ఒక సారి మళ్ళీ చెక్ చేయాలనీ అన్నారు. పంపిణి చేసే సిబ్బంది మొదటి వ్యక్తి నుండి 60 వ్యక్తి వరుకు ఒక టైమ్ ప్లాన్ చేసుకొని, వాళ్ళకు ముందుగానే తెలియజేయాలన్నారు. పించేన్లు అందించే సంబంధిత అధికారులు పని తీరు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు .అందులో భాగంగా రాయవరం ఎంఆర్ఓ బి.వెంకట భాస్కర్,వర్క్ ఇన్స్పెక్టర్ జి.వి వి ప్రసాద్ రావు,ఈఓ పి ఆర్ డి ఎం. శ్రీనివాసరావు,మండల ఇంజనీరింగ్ ఆఫీసర్ రామనారాయణ,సిసి డిఆర్ డిఏ ఎండి.నాసర్ హుసేన్,మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కే. ప్రభాకర్, ఏపీఓఎన్జిఆర్ఎస్ జె.సుధారాణి,హౌసింగ్ ఎఈ జిఎస్ఎన్ దాసు, ఏపిఎం డిఆర్డిఏ వెలుగు నాగేశ్వరరావు,జెఈ మేనేజర్ రాయవరం కే. కనకలత,ఎంఈఓ 1 పి. లక్ష్మణమూర్తి,ఎంఈఓ 2 వై.సూర్యనారాయణ నీయమితులయ్యారు. పింఛన్ పంపిణీ చేసే సచివాలయం మరియు ఇతర శాఖల సిబ్బంది ఏ విధమైన ఆలస్యం వహించరాదని, ఏ విధమైనటువంటి సెలవులు పెట్టకూడదని ఆదేశించారు. ఒకవేళ ఎటువంటి పరిస్థితుల్లోనైనా పంపిణీ కార్యక్రమంలో ఆలసత్వం వహించిన ఎడల వారిపై తగు చర్యలు తీసుకుంటామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ తెలియజేశారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడుకి తీవ్ర గాయాలు

**రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** శివకోడు లోని చిన్నోడు బ్రాందీ షాప్ సమీపంలో బైపాస్ రోడ్డు పై జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం నారాయణ స్కూల్ బస్ బైపాస్ రోడ్డు దాటు తుండగా పాలకొల్లుకు చెందిన మండేల శ్రీనివాస ఫణి కుమార్ పృద్వి కి తలకు బలమైన గాయమైంది.గాయపడ్డ క్షతగాత్రుని స్థానికులు హుటాహుటిన రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన పృద్వి కోనసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్)కి చెందిన విద్యార్థిగా అతని వద్ద ఉన్న ఐడి కార్డ్ ఆధారంగా గుర్తించారు.బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం,అజాగ్రత్త ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. రాజోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఉచిత కంటి వైద్య శిబిరం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** లేజర్ రైట్ ఐ కేర్ డిపార్ట్మెంట్ అంబాజీపేట వారి వైద్య బృందం సహకారంతో 29 11 2024 శుక్రవారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు అంబాజీపేట మెట్ల కాలనీ షాది ఖానా వద్ద కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి చూపు బాగు చేసుకొనుట కొరకు సుమారు నూట పదిమంది కంటి సమస్యలు ఉన్నవారిని గుర్తించి ఉచితంగా పరీక్షించి మందులు, తగు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి బషీర్, ఫిరోజ్, మహమ్మద్ మహబూబ్ షరీఫ్ ,తదితరులు పాల్గొన్నారు.



### గండ్రోతు దుర్గాదేవి ఆధ్వర్యంలో ఆదిమూలం రాజేష్‌కి

## వైద్యం నిమిత్తం 35,420 వేల రూపాయలు అందజేత



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** దాతల సాయంతో రాజేష్ కి 35,420 రూపాయలను అందజేసిన గండ్రోతు దుర్గాదేవి.మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో నివాసం ఉంటున్న మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆదిమూలం రాజేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు యాక్సిడెంట్లో ఆ యువకుడి లివర్ కి బలమైన గాయం కావడంవల్ల ఎమర్జెన్సీగా సర్జరీ చేయవలసి వచ్చింది హాస్పిటల్లో సుమారు మూడు నుండి నాలుగు లక్షలు ఖర్చు అవుతుందని మెరుగైన ట్రీట్మెంట్ చేయాలని డాక్టర్లు చెప్పగా వీళ్లది రోజువారీ ఒక కూలి కుటుంబం కావడం తో వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేకావడంతో ఎవరైనా దాతలు ఉంటే స్పందించాలని వారు మనం ట్రస్ట్ రావులపాలెం ఇంచార్జ్. ప్రజా సేవకురాలు. జనసేన పార్టీ వీర మహిళా గండ్రోతు దుర్గాదేవిని కోరగా ఆమె దాతల సహాయంతో 35,420 రూపాయలను కలెక్ట్ చేసింది శుక్రవారం నాడు దుర్గాదేవి ఆధ్వర్యంలో పలువురు రాజేష్ ఇంటికి వెళ్లి ఆ డబ్బులను అందజేశారు వైద్యం కోసం హెల్ప్ చేయడంలో సహకరించిన దాతలు ప్రతీ ఒక్కరికి మనం ట్రస్ట్ సభ్యులకు మిత్రులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టేకి రామకృష్ణ, గల్లా సత్యప్రకాష్, ఏలుబోలు సత్యప్రసాద్, పమిడికొండల శాంతరాజు తదితరులు పాల్గొన్నారు

### 84 వివిధ రకాల సంస్థల్లో చిన్నారులకు

# ఐసిఐసిఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపు

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు, చిల్డ్రన్ హెల్త్ కేర్ కేంద్రాల చిన్నారులు అనాధాశ్రయాలలో ఆశ్రయం పొందుతున్న అనాధలు సుమారు 8500 మందికి ఐసిఐసిఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింప చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు వసతి గృహ సంక్షేమ అధికారులు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో సమావేశం నిర్వహించి ఐసీసీ లాంబార్డ్ ఇన్సూరెన్స్ వర్తింపు ఆన్లైన్ ప్రక్రియ విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 84 వివిధ రకాల సంస్థలు ఉన్నాయని వీటిలోని వారికి ప్రమాదం జరిగిన మొదటి గంటలో (గోల్డెన్ అవర్) అత్యవసర వైద్య సేవలు అందించు నిమిత్తం ఐసిఐసిఐ లాంబార్డ్ ఆరోగ్య భీమా సేవలు అందుబాటులో తేవడం జరిగిందన్నారు. వసతి గృహాల్లో పిల్లలు ఆటల సందర్భంలో ప్రమాదాలు జరిగినట్లయితే వెంటనే దగ్గరలోని ఎం ప్యానల్ ఆసుపత్రి అంబులెన్సును ముందుగానే టైయప్ చేసుకొని ఉంచుకున్న అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆ యొక్క ఎం ప్యానల్ తరలించి ప్రాథమిక వైద్య చికిత్సలు రిపేరు మెరుగైన చికిత్సలు అందిస్తూ నగదు రహిత సేవలను పొందే విధంగా ఆన్లైన్ యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు వంటి అత్యవసర సందర్భాల్లో ఈ యొక్క సేవలు మరింతగా దోహద పడతాయన్నారు. వసతి గృహానికి దగ్గరలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను మ్యాపింగ్ చేయడం ద్వారా ఐసిఐసిఐ లాంబార్డ్ ప్రతినిధులు యొక్క సేవలను త్వరితగతిన అందుబాటులోకి తెస్తూ ఆరోగ్య భద్రతకు నగదు రహిత సేవలు ద్వారా సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారికి, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం కు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఈ హెల్త్ ఇన్సూరెన్స్ భరోసాను కల్పిస్తుందన్నారు. మొదటిగా 50, వేలు వరకు నగదు రహిత వైద్య సేవలు పొందవచ్చు అన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులు గతంలో తమకు విద్యార్థుల విషయంలో ఉన్న అనుభవాలను తెలియజేయాలని సూచించారు. ఆ అనుభవాలను కూడా వీటిలో చేరిస్తే మరింతగా మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో ముమ్మిడివరం, అమలాపురం, రామచంద్రపురం మండలాలలో ఎం పేనల్ ఆసుపత్రులను వసతి గృహాలకు టైయప్ చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ 3 నాటికి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఐసిఐసిఐ లాంబార్డ్ ప్రతినిధి ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ అంబులెన్స్ కూడా దగ్గర్లో టైయప్ చేసుకోవడంతో మొదటి గోల్డెన్ అవర్లో సంపూర్ణమైన వైద్య సేవలను సత్వరమే పొందేందుకు ఆస్కారం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులకు గుర్తింపు కార్డు లేదా ఆధార్ కార్డు చూపి ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ ఆన్లైన్లో చేసుకోవచ్చునని సాధారణంగా రెండున్నర లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చునని ఆయన తెలిపారు. వైద్య సేవలు అందించిన ఎం ప్యానల్ ఆసుపత్రి వైద్యులు అందించిన వైద్య సేవల చార్జీలను ఆన్లైన్లో పొందు పరుస్తారని అప్రూవల్ చేసి తదుపరి 40 నిమిషాలలో వారికి పేమెంట్ జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టులో ఏ జబ్బుకైనా రూ.50వేల వరకు వినియోగించుకుని అవకాశం ఉందన్నారు. ఇండియాలో ఎక్కడి నుంచైన వైద్య సేవలు పొందవచ్చునన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అద్భుతమైన వైద్య సేవలు పొందే అవకాశం ఈ ప్రాజెక్టులో ఉందన్నారు. ఈ సత్వర వైద్య సేవలను సద్వినియోగ పరుచుకుని ఆరోగ్యంగా జీవించాలన్నారు. ఈ విధానంలో సమయం ఆదాతో పాటుగా నగదు రహిత వైద్య సేవలు సత్వరమే పొందవచ్చునని ఆయన తెలిపారు. ఆన్లైన్ విధివిధానాలపై వసతి గృహ అధికారులకు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అవగాహన పెంపొందించారు. సందేహాలను నివృత్తి కొరకు 1800 2666 టోల్ ఫ్రీ నెంబర్లు సంప్రదించవ చ్చునన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారిడాక్టర్ ఎం. దుర్గారావు దొర, ఐసిడిఎస్ పిడి ఎం ఝాన్సీ రాణి, బీసీ సంక్షేమ అధికారి ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి పి.జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.






### అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం బాబు

## అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఎటువంటి ప్రాణహాని తలపెట్టకుండా కోర్టులో హాజరు పర్చాలని పి.డి.ఎస్.యు, పి.ఓ.ఎల్,ఐ ఎఫ్ టి యు, ఏఐకేఎంఎస్, ప్రజా సంఘాలు డిమాండ్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ఐదు దశాబ్దాల నుంచి ఆదివాసీ,ప్రజల పక్షాన ఏజెన్సీ గోదావరి లోయ ప్రతిఘటన పోరు బాటలో అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తూ, దున్నే వానికే భూమి కావాలని నినాదంతో,లక్షలాది పోడు భూమిని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు పంచిపెట్టిన,అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో,సొంత జీవితాన్ని వదిలిపెట్టి, బందూకు చేతబట్టి, అడవివోద్యమానికి నాయకత్వం వహిస్తూ, చిన్నతనం నాటి నుంచే విప్లవోద్యమంలో మమేకమై, తనపై, తన కుటుంబంపై శత్రువు నిర్బంధాలను, దాడులు చేస్తున్న అధిగమిస్తూ, ఉంటే ప్రాణం, పోతే ప్రాణం అంటూ, సాయుధ బాటని ఎత్తుకున్నాడు. ఇల్లందు, ఏజెన్సీ ప్రాంతంలో ఎందరో, వీరులు, దీరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను పీడిత ప్రజల కోసం తృణప్రాయంగా పోలీసు దాడులలో ప్రాణాలు అర్పించారు. ఏనాడు, ప్రాణాలను లెక్కచేయకుండా, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన లైన్ కోసం పరితపించాడు. ఆ లైన్ అమలు కోసం,దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథా మార్గం చేయిబూనాడు.

ఆలుపెరగని ఆదివాసీల ఆశాజ్యోతిగా, ప్రజల తలలో నాలుక లాగా నీళ్లలో చాపలాగా ప్రతిఘటన పోరాటానికి తన జీవితం ప్రాణంగా పెట్టి, అజ్ఞాత బాట పట్టిన ఆదివాసి బిడ్డ,సామాన్య స్థాయి నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా,రాష్ట్ర కమిటీ నాయకుడిగా ఎదిగి ప్రజల వెన్నంటే ఉంటూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదిస్తూ, ఈ విప్ల ఉద్యమంలో విరామం లేకుండా పని చేస్తున్నటువంటి కామ్రేడ్ రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ తన స్వగ్రామం గండి కింద ఎల్లాపురం ఇంటి వద్ద ఉన్నతనని పోలీసులు వలపన్ని 28-11-2024 నిన్న సాయంత్రం అరెస్టు చేయడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన అరెస్టు చేసిన కామ్రేడ్ రమేష్‌ను ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా, వెంటనే బేషరతుగా కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేస్తున్నాం. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా 6 గ్యారంటీలతో, ఏడో హామీ ప్రజాస్వామ్యం అని గావు కేకలు పెట్టే, ప్రభుత్వం,ప్రజా ఉద్యమాలపై, పీడిత, ప్రజల నాయకులపై అక్రమ కేసులు, బూటుకపు ఎన్‌కౌంటర్లు పేరుతో నరహంతక పాలన కొనసాగిస్తుందని, ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి, అరెస్టు చేసిన ప్రజానాయకుడు కామ్రేడ్ రమేష్‌ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేస్తున్నాం.

### ఏడిదలో గ్యాస్ సిలిండర్ పేలి

## రెండు తాటాకు ఇళ్ళు దగ్ధం

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వేగుళ్ళ





**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏడిద గ్రామంలో దేవుడు చేను కాలనీలో గ్యాస్ సిలిండర్ పేలి రెండు తాటాకు ఇల్లులు పూర్తిగా దగ్ధమై ఇంట్లో ఉన్న వస్తువులు, సామాన్లు పూర్తిగా కాలిపోయి నిరాశ్రయులైన గేదెల వరలక్ష్మి, సిర్రా అన్నపూర్ణ లను మరియు గ్యాస్ సిలిండర్ పేలుడుకు తాటాకు ఇల్లు ప్రక్కనే ఉన్న పల్లేటి వినోద్ కుమార్ కు చెందిన భవనం పాక్షికంగా దెబ్బతినటంతో వార్ని శుక్రవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేగుళ్ళ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం 10 గంటల సమయంలో ఈ ప్రమాదం సంభవించిందని, ఆ సమయంలో ఇళ్ళలో ఎవరూ లేరని, సుమారు 5 లక్షల వరకూ ఆస్థినష్టం ఉంటుందని గ్రామస్థులు ఎమ్మెల్యే కు తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే వేగుళ్ళ రూ.5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామస్థులు రూ.20 వేల రూపాయలు, 78 కేజీల బియ్యం, కూరగాయలు, పప్పులు అందజేశారు. ప్రమాదంలో నష్టపోయిన బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతిన వీర్రాజు, మేక జేజిబాబు, గొడవర్తి ఎర్రబ్బు, బలుసు శ్రీను, చిట్టూరి ప్రసాద్, ముగ్గుళ్ళ కాళీకృష్ణ, పదం ఆనంద్, ముగ్గుళ్ళ సత్తిబాబు, రాణా, చిలుకూరి కృష్ణ, జనసేన ప్రెసిడెంట్ రాజా, పట్నాల శ్రీరామ్, వైట్ల సాయికిరణ్, సరికొప్పుల రాముడు, తదితర్లు ఉన్నారు.

### సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై

## పోలీసులకు పిర్యాదు చేసిన కాపునాడు నాయకులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ 08-01-2023న ట్విట్టర్ వేదికగా సామాజిక మాంధ్యములలో “కాపు” కులంపై చేసిన వ్యాఖ్యల పట్ల కాపునాడు తీవ్ర నిరసనను వ్యక్తం చేసింది. ఈ మేరకు రామ్ గోపాల్ వర్మపై బి.యన్.యస్ 196 సెక్షన్ మరియు ఇతర సంభందిత సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయాలని కోరుతూ, అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో రాష్ట్ర కాపునాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్ పిలుపు మేరకు సంయుక్త కార్యదర్శి అబ్బిరెడ్డి శ్రీరామ్మూర్తి మరియు కాపునాడు సంఘీయులు పిర్యాదు చేశారు. ది.08-01-2023 న తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, అప్పటి మాజీ ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ భేటీ అయ్యి రానున్న ఎన్నికలలో సీట్ల సర్దుబాటు గురించి చర్చించుకున్న సందర్భంగా సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందిస్తూ “అర్ . ఐ.పి.కాపులు - కంగ్రాట్యులేషన్స్ కమ్మోళ్లు” అని ట్విట్టర్ వేదికగా వ్యాఖ్యానించారనీ, అర్.ఐ.పి. అన్న పదం కాపు కులాన్ని కించపరుస్తూ, ఆ కులానికి శ్రద్ధాంజలి అనే విధంగా ఉందనీ ఫిర్యాదులో పేర్కొన్నారు. సభ్య సమాజంలో అశాంతిని సృష్టిస్తూ తన అనాగరిక ధోరణితో కులాల మధ్య అంతరాలను పెంచు తున్న రామగోపాల్‌వర్మపై తగిన చర్యలు తీసుకోవాలని కాపునాడు పక్షాన కోరారు.” కేవలం డబ్బు కోసం తన సొంత కాపుల్ని, కమ్మోళ్ళకి అమ్మేస్తాడని ఊహించలేదు.. అర్. ఐ.పి.కాపులు కంగ్రాట్యులేషన్స్ కమ్మోళ్లు అంటూ రామ్‌గోపాల్ వర్మ అప్పట్లో అంతర్జాతీయంగా కోట్లాదిమంది వీక్షించే సామాజిక మాంధ్యమం అయిన ట్విట్టర్ (ఇప్పుడు ఎక్స్) వేదికగా రామ్ గోపాల్ వర్మ ఖాతాలో 08-01-23, రాత్రి 11:05 నిమిషాలకు పోస్ట్ చేసి వ్యాఖ్యానించ డంపై పవన్ కళ్యాణ్‌ని మరియు కాపు కులాన్ని కించపరిచి డబ్బుకు అమ్ముడుపోయారని దిగజార్చి చెప్పడమేనని భావిస్తున్నామన్నాము.” భిన్నత్వంలో ఏకత్వం” గల భారత రాజ్యాంగ స్ఫూర్తిని అనుసరిస్తూ రాష్ట్రంలోని కులాలన్నీ సోదర భావంతో కలిసి మెలిసి నడుస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న ప్రస్తుత తరుణంలో రామ్ గోపాల్ వర్మ వంటి విభజన వాదులు చేసే వ్యాఖ్యలు సమాజంలో అశాంతిని సృష్టిస్తూ, ప్రజాస్వామ్య స్ఫూర్తికి భంగం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కాపు కులస్తులం దరి వ్యక్తిత్వ హననానికి పాల్పడిన రామగోపాల్ వర్మపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టి తగిన శిక్షలు విధించాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నాయకులు గంగు మళ్ళ శ్రీనివాస్, పత్తి దత్తుడు, తోట శ్రీను, అడబాల తాతకాపు, విళ్ళ సుబ్బారావు, గుండా బత్తుల తాతాజీ,జాంబ తిరుపనాదం, చాగంటి ప్రసాద్, దైవాల రాంబాబు, పోలిశెట్టి వీరబాబు, గుర్రాల రమేష్,గారపాటి బాలాజీ,వింటి దిలీప్,దార్లంక సురేష్ కాపు యువత పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమ నిమిత్తం విరివిగా విరాళాలు ఇవ్వండి

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 29: సాయుధ బలగాల పతాక దినోత్సవ ఫండ్ కొరకు విరివిగా విరాళాలు అందించి సైనికుల సంక్షేమానికి తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు సాయుధ బలగాల పతాక దినోత్సవ ఫండ్ గోడ పత్రికను మరియు క్యూ ఆర్ కోడ్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనికుల సంక్షేమానికి మిలట్రీ వెల్ఫేర్ ఫండ్ కు విరివిగా విరాళాలు అందిస్తూ తమవంతు భాగస్వామ్యం వహించాలని సూచించారు. స్వాతంత్ర్యం పొందిన తరువాత ప్రభుత్వం తన రక్షణ సిబ్బంది సంక్షేమా న్ని నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించి. డిసెం బర్ 7న ఏటా జెండా దినోత్సవాన్ని పాటించాలని నిర్ణయిం చిందన్నారు జెండా దినోత్సవాన్ని పాటించడం వెనుక ఉన్న ఆలోచన సాధారణ ప్రజలకు చిన్న జెండాలను పంపిణీ చేయడం మరియు బదులుగా విరాళాలు సేకరించడం. దేశం కోసం పోరాడే సాయుధ దళాల సిబ్బంది కుటుం బాలను మరియు వారిపై ఆధార పడిన వారిని సంరక్షించడం భారతదే శంలోని పౌర జనాభా యొక్క బాధ్యతని భావించినందున జెండా దినోత్సవం మరింత ప్రాము ఖ్యతను సంతరించుకుందన్నారు యుద్ధంలో మరణించిన వారి పునరావాసం,,సేవ చేస్తున్న సిబ్బంది మరి యు వారి కుటుంబాల సంక్షేమం,మాజీ సైనికులు మరియు వారి కుటుంబా ల పునరావాసం మరియు సంక్షేమం కొరకు ఈ నిధులు వినియోగిస్తారన్నారు. సాయుధ బలగాల జెండా దినోత్సవం మరియు జెండాల పంపిణీ ద్వారా నిధుల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ అధికారి కెప్టెన్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు





## ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుభ్రపడ్డ
# కూనవరం తపాలా కార్యాలయం

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రంలో ఉన్న మండల తపాలా కార్యాలయం వద్ద ఫ్రైడే -డ్రైడేలో భాగంగా కూనవరం మండల ఈవో ఆర్డి రామాంజ నేయులు, గ్రామ పంచాయతీ ఈవో సురేష్, సచివాలయం సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, తపాలా కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొని తపాలా కార్యాలయం ఆవరణలో ఉన్న చెత్తను, ముళ్లపొదలను తొలగించారు.



## సంక్షేమ పథకాలు అందాలంటే
# హౌస్ హెూల్డ్ జియో ట్యాగ్గింగ్ సర్వే తప్పనిసరి

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రంలో గత కొన్ని రోజులుగా హౌస్ హెూల్డ్ జియో ట్యాగ్గింగ్ సర్వే జరుగుతుంది. సర్వేలో భాగంగా కూనవరం ఈఓఆర్డి రామాంజనేయులు,కూనవరం పంచాయతీ ఈవో సురేష్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది పాల్గొని ప్రతి గృహ సముదాయానికి వెళ్లి, ప్రతిగృహం నందు ఉన్న సభ్యులను ట్యాగింగ్ చేస్తున్నారు. సచివాలయం సిబ్బంది చిచ్చడి అశోక్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ కార్యక్రమాలు అన్ని అందాలంటే ఈ హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ సర్వే తప్పనిసరి అని తెలిపారు.







## ఒకరోజు ముందుగా
# ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పండగ

**- 2,73,881 పెన్షన్ దారులకు 115.69 కోట్ల రూపాయలు పంపిణీకి సిద్ధం...**
**- జిల్లా కలెక్టర్**




**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో ఒకరోజు ముందుగానే నవంబర్ 30వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు 2 లక్షల 73 వేల 881 మందికి 115.69 కోట్ల రూపాయలు పంపిణీకి ఏర్పాట్లు పూర్తయ్యాయని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. నవంబర్ మాసపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ డిసెంబర్ మొదటి తేదీన పంపిణీ చేయవలసి ఉండగా ఒకటో తేదీ ఆదివారం ప్రభుత్వ సెలవు దినం వచ్చినందున కాకినాడ జిల్లాలో ఒకరోజు ముందుగానే నవంబర్ 30 వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుండి ప్రారంభమవుతుందని, గ్రామ/వార్డ్ సచివాలయాల సిబ్బంది పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందిఇస్తా మాన్నారు. 30 వ తేదీనే నూరు శాతం పెన్షన్ల పంపిణీకి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఇందుకోసం సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో నవంబర్ 30 న శనివారం ఉదయం 6.00 గంటలకు పెన్షన్ లు పంపిణీ ప్రారంభించి, పెన్షన్ దారులు అందరికీ పంపిణీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎక్కడ ఏ ఒక్క పొరపాటు జరగకుండా పింఛన్లు పంపిణీ జరగాలన్నారు. ఇందుకోసం మండల స్థాయి ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని ప్రతి గంటకు మానిటర్ చేయాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు

# ప్రజారోగ్యమే ధ్యేయంగా యోగ భారత్ ఫౌండేషన్ సేవలు

**- ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మేకల కృష్ణ**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వదేశీ, విదేశీ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా యోగా భారత్ ఫౌండేషన్తన విస్తృత సేవలను అందిస్తోందని ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మేకల కృష్ణ వెల్లడించారు. అంతర్జాతీయంగా యోగా, యోగ థెరపి అన్లైన్ క్లాసులు, సోరియాసిస్ తగ్గుటకు మందులు, సామజిక సేవలను యోగ భారత్ ఫౌండేషన్ అందిస్తున్నదనీ కృష్ణ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని మండల కేంద్రం గొల్లప్రోలులో 20 సంవత్సరాల క్రితం ఈ యోగ భారత్ ఫౌండేషన్ ను యోగా థెరపిస్ట్, యోగా భారత్ ఫౌండేషన్ ఛైర్మన్, రాష్ట్ర ఉత్తమ యోగాథెరపిస్ట్ అవార్డు గ్రహీత, 'యోగరత్న" బిరుదు గ్రహీత జ్యోతుల నాగేశ్వరరావు టగురూజీఊ స్థాపించారని పేర్కొన్నారు. ఈయన యోగ థెరఫీలో 24 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం గలిగి ప్రపంచ వ్యాప్తంగా అనేక వేల మందికి యోగ చికిత్సా విధానాన్ని అందిస్తున్న యోగ నిష్ణాతులని కృష్ణ పేర్కొన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం...అది యోగతోనే సుసాధ్యం... అనే లక్ష్యంతో, ఇది యోగా మాత్రమే కాదు యోగా థెరపీ కూడా అనే నినాదంతో ఈ సంస్థ యోగ, యోగాథెరపీ సేవలను ఉచితంగా అందిస్తోందని కృష్ణ వెల్లడించారు. బిపి, షుగర్, ఆస్తమా, అధిక బరువు, నడుము నొప్పి, వెరికోసిస్ పెయిన్స్, సయాటిక, పిసిఓడి, పిసిఓఎస్, మోకాళ్ళ నొప్పులు వంటి రోగాలు, అనారోగ్య సమస్యలను ఆసనాలు, యోగ ముద్రలు, సూక్ష్మ బాహ్య వ్యాయామాలు, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, వివిధ ధ్యాన పద్ధతులు, ఆహార నియమాలు వంటి యోగ థెరపీ శిక్షణతో జ్యోతుల నాగేశ్వరరావు టగురూజీఊ నయం చేస్తున్నారని రాష్ట్ర కార్యదర్శి కృష్ణ వెల్లడించారు. ఈ ఫౌండేషన్ సేవలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళేందుకు మేకల కృష్ణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జ్యోతుల నాగేశ్వరరావు టగురూజీ ఆధ్వర్యంలో యోగ, యోగథెరపి కార్యక్రమాన్ని ప్రతి రోజు మొదటి తరగతులను ఉదయం 5 నుంచి 06.45 గంటల వరకు, రెండవ తరగతులను 9 నుండి 10 గంటల వరకు అంతర్జాలం ఆధారంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. యోగ, యోగా థెరఫీ ద్వారా ప్రతి మనిషిలోని ఉన్న అంతర్గత ప్రధాన అవయవాలు పనితీరు మెరుగు పడుతుందని, యోగ చేసే ప్రతి సాధకుడులో శారీరక, మాసిక రుగ్మతలను రూపుమాపడానికి యోగాభ్యాసం ఎంతగానో పనిచేస్తుందని, ఎంతో మంది తగు ఆరోగ్య ప్రయోజనాలను పొందుతున్నారని కృష్ణ వెల్లడించారు. ఇప్పటికే యోగ ఆన్లైన్ క్లాసుల్లో వివిధ దేశాలకు చెందిన వారు, మనదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందినవారు యోగ అభ్యాసకులుగా ఆన్లైన్ క్లాస్లులతో పూర్తి ఆరోగ్య వంతులు అవుతూ లబ్ధి పొందుతూ ఉన్నారని మేకల కృష్ణ తెలిపారు. యోగ, యోగ థెరపి అన్లైన్ క్లాసుల పట్ల అసక్తి గల వారు డిసెంబరు 1వ తేదీ ఆదివారం రాత్రి 8 గంటలకు జూమ్ క్లాసు నూతన సభ్యుల పరిచయ కార్యక్రమంలో పాల్గొంటే డిసెంబరు 2 సోమవారం ఉదయం 5.30 గంటల నుండి జరిగే యోగ, యోగథెరపి ఆన్లైన్ క్లాసుల్లో కొత్తవారు జాయిన్ అవ్వడానికి అవకాశం ఉన్నదని కృష్ణ వెల్లడించారు. ప్రతి ఒక్కరు యోగ అన్లైన్ క్లాసులో జూమ్ ఐడి 9032095977లో పాస్వర్డ్ యోగా 279 ద్వారా చేరి పరిపూర్ణమైన ఆరోగ్యం పొందాలని, పూర్తి వివరాలకు యోగభారత్ ఫౌండేషన్ వ్యవస్థస్థాపక అధ్యక్షులు గురూజీ జ్యోతుల నాగేశ్వరరావుని చరవాణీ 90320 95977 లో సంప్రదించాలని యోగ భారత్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మేకల కృష్ణ ఈ ప్రకటనలో పిలుపును ఇచ్చారు.

## రేపే సాగర తీరంలో
# 49వ మహా కుంభాభిషేకం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** గత 48 ఏళ్లుగా నిర్విరామంగా కాకినాడ సాగర తీరంలో శ్రీశ్రీశ్రీ మంగళాంభిక సమేత ఆది కుంభేశ్వర స్వామి వారి 49వ మహా కుంభాభిషేకం డిసెంబర్ 1వ తేదీ ఆదివారం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు భోగిరెడ్డి తాతయ్య నాయుడు, తోట పుండరీకాక్షులు (బాబి), చిట్నీడి శ్రీనివాస్, గంగాపాత్రుని వాసు, నామన సత్య ప్రసన్నలు తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా మాట్లాడుతూ ఈ మహా కుంభాభిషేక మహెూత్సవంలో భక్తుల సౌకర్యార్థం స్నాన ఘట్టం ఏర్పాటు చేయడమే కాకుండా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్తీక అమావాస్య రోజున ఈ మహా కుంభాభిషేక మహెూత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించి ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఆదివారం అమావాస్య సందర్భంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారు, స్వామి వార్లకు అభిషేకాలు ప్రారంభమవుతాయని బాబీ, వాసు, ప్రసన్నలు చెప్పారు.



## ఆలయానికి రూ.1,01,116
# కానుక ఇచ్చిన గౌతు నాగు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయానికి రూ. 1,01,116 లను స్థానిక భక్తుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, ఉపసర్పంచ్ గౌతు సుబ్రహ్మణ్యం, సత్యవేణి దంపతులు కానుకగా అందించారు. దేవుని పేరిట ఈ కానుకను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మంచాల సత్యనారాయణకు ఉప సర్పంచ్ దంపతులతోపాటు వారి కుమారుడు అశోక్ బాబు, చల్లా సుధీర్ కుమార్, ఆశా సృజన దంపతులు సంయుక్తంగా శుక్రవారం ఆలయంలోనే కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి సమక్షంలో అందజేశారు. ముందుగా ఆలయంలో ఆలయ పురోహితులు ర్యాలీ సుబ్రహ్మణ్య కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించినర అనంతరం ఈ మొత్తాన్ని అందజేశారు. స్వామి ఆలయాన్ని గ్రానైట్ రాళ్ళ అమరికతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే నిమిత్తం స్వామికి ఈ కానుకను సమర్పించామని గౌతు నాగు ఈ సందర్భంగా వెల్లడించారు. ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త మంచాల సత్యనారాయణ మాట్లాడుతూ స్వామి ఆలయాన్ని ప్రతిష్టించినప్పటి నుండి పలువు రు దాతలు, భక్తుల ఆర్థిక ప్రోత్సాహక సహాయంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో స్వామి వారికి పాలెపు దుర్గారావు దంపతులు కంచు కిరీటాన్ని, మద్దాల సూర్యనారాయణ దారా పాత్రను, మొండి వీర వెంకటరమణ మాస్టారు నాగాభరణాన్ని కానుకలుగా అందజేశారని తెలిపారు. స్టీల్ రైలింగ్స్ నిర్మాణానికి గౌతు వాసు దంపతులు, ఆలయం ముఖ మండపంనకు ఎదురుగా నిర్మించిన రేకుల షెడ్డుకు అడపా సత్తిబాబు దంపతులు నగదు కానుకలను అందించారని, ఈ విధంగా భక్తులు, గ్రామ పెద్దల సహకారంతో ఈ ఆలయం దినదిన అభివృద్ధి చెందుతూ వస్తోందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మంచాల సత్యనారాయణ స్థానిక మీడియాకు వెల్లడించారు. స్వామి వారి సేవలో పాల్గొంటున్న భక్తులు, దాతలు స్వామి ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవ సేవ

**ఏఎన్ఎం సత్యవేణి**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం లెప్రషి కాలనీలో జరిగిన డి.పి.ఎం.ఆర్ కేసెస్ కౌన్సిలింగ్ లో భాగంగా వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్రం వేరుపల్లి సచివాలయంలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న సత్యవేణి 30 మంది వ్యాధిగ్రస్తులకు భోజన సదుపాయం కల్పించినారు.ఈ కార్యక్రమానికి జిల్లా డిప్యూటీ పేరమెడికల్ ఆఫీసర్ మాధవరపు వెంకటేశ్వర్లు హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని తలచి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సత్యవేణి నీ అభినందించారు.తన 30 సంవత్సరాల సర్వీస్ లో ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం ముందుకు వచ్చి లెప్రసీ పేషెంట్లకు ఇటువంటి అన్నదాన కార్యక్రమం పాల్గొనడం ఇదే మొదటిసారి అని ప్రశంసించారు. అదేవిధంగా రిటైర్డ్ డిపిఎమ్ఓ గొల్లపల్లి కృష్ణ మాట్లాడుతూ పదవీ విరమణ పొందినా ప్రజలకు సేవలు చేయటంలో ఎప్పుడూ ముందుంటామని,ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఫోన్ చేస్తే మీకు కావాల్సిన వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడానికి నేను మరియు నాతోటి రిటైర్డ్ డిపి ఏమో కృష్ణా రావు సిద్ధంగా ఉంటామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వేరుపల్లి సచివాలయం సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సత్యవేణి అభినందించి ఆమెను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మేము కూడా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలియజేసారు.

## సామాజిక స్థలాలలో
# అక్రమ కట్టడాలను ఆపాలి

**- సిపిఎం బృందం డిమాండ్**



**కాకినాడ రూరల్ (తూరంగి), విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం తూరంగి పంచాయతీ పరిధిలో అల్లూరి సీతారామరాజు కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 217 /26 లోని సామాజిక స్థలంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను సీపీఎం పార్టీ రూరల్ కమిటీ బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా పార్టీ కన్వీనర్



తిరుమల శెట్టి నాగేశ్వరరావు మట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న పార్క్ , వాకింగ్ ట్రాక్ పనులు ఈ స్థలంలో జరుగుతుండగా మరో వెట్కపు దక్షిణం వైపుగా ఉన్న మిగిలిన సమాజిక స్థలంలో జరుగుతున్న అక్రమ కట్టడాల్ని పార్టీ బృందం పరిశీలించింది. తక్షణం ఈఅక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి జోగా రమణమ్మ తో ఫోన్లో మాట్లాడగా దీనికి పంచాయతీ అనుమతులు లేనికట్టడమని ఆమె తెలియజేశారు. దీనిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చింతపల్లి అజయ్ కుమార్ మట్లాడుతూ బలహీనవర్గాలు నివశిస్తున్న ఈ కాలనీ దక్షిణం వైపు ఈ సమాజిక స్థలంలో భవిష్యత్ లో సామాజిక స్థలంలో " ఆధునిక సామాజిక భవనం 'నిర్మాణం జరిపే ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. కావున పంచాయతీ అధికారులు తక్షణం ఈఅక్రమ నిర్మాణాలను తొలగించి సమజిక స్థలాలను కాపాడే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ బృందంలో తొట్టిపూడి రాజా, తటవర్తి సుబ్బారావు, రచ్చా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆనందోత్సవం

**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కార్తీక బహుళ త్రయోదశి గురువారం సందర్భంగా అరట్లకట్ట శ్రీ భ్రమరాంబా సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో నందోత్సవం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అర్చకులు కొంతేటి శివ శర్మ, పిఠాపురం పాదగయ ఆలయ అర్చకులు కోట వీర వేంకట సత్యనారాయణ, ఆధ్వర్యంలో ప్రదోషకాలంలో నందీశ్వరునికి అభిషేకం అనంతరం ఉమా జ్యోతిర్లింగార్చన, నందిఉత్సవం, దీపాలంకరణ సేవ,సహస్ర నామార్చన నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ జరిగాయి. భక్తులు యావన్మంది ఈకార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు అయ్యారు.కార్యక్రమంలో యరమాటి సతీష్, సానా వీరబ్రహ్మం,ధారా రాజు,కృష్ణంరాజు, సుబ్బు,సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



# సరికొత్త వాట్సాప్ మెసేజ్ స్కాం పట్ల అప్రమత్తంగా ఉండండి

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** మీ వాట్సాప్‌కు +7 తో మొదలయ్యే నంబర్ల నుండి మెసేజ్ వస్తే అప్రమత్తంగా ఉండండి. ఆ మెసేజ్ మీరు ఓపెన్ చేస్తే మీ ఫోన్ మొత్తం హ్యాకర్ల చేతికి వెళ్తుంది. మీ ప్రమేయం లేకుండానే మీ ఫోన్ గ్యాలరీ బ్యాంక్ అకౌంట్ డిటైల్స్, వాట్సాప్ తదితర ముఖ్యమైన సమాచారం మొత్తం హ్యాకర్ల చేతికి వెళ్తుంది. కావున మీకు +7తో మొదలయ్యే నంబర్ల నుండి మెసేజ్ వస్తె ఓపెన్ చేయకుండా ఆ నంబర్ పై లాంగ్ ప్రెస్ చేస్తే పైన బ్లాక్ ఆప్షన్ కనబడుతుంది. వెంటనే బ్లాక్ చేసి ఆ చాట్ మీద మళ్ళీ లాంగ్ ప్రెస్ చేస్తే డిలీట్ ఆప్షన్ వస్తుంది. డిలీట్ చేయండి. ఆ తర్వాత రైట్ సైడ్ కార్నర్ లో ఉండే మూడు నిలువు చుక్కలపై నొక్కితే మూడో ఆప్షన్ Linked






Devices అని వస్తుంది. అందులో మీ ఫోన్ వేరే ఎవరి ఫోన్ కైన లింక్ అయ్యి ఉందేమో చెక్ చేసుకోండి. ఒక వేళ అంటే మీ ఫోన్ హ్యాక్ అయినట్లు గమనించండి. వెంటనే Unlink చేసి ఫోన్ ఫార్మాట్ చేసుకోండి. జాగ్రత్త పడండి.

## మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ని సత్కరించిన దళిత నేతలు



**రాజానగరం విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి చిరు సత్కారం చేసిన తూర్పుగోదావరి జిల్లా రాజనగరం మండలం కొత్తపల్లి రఘు,యార్లగడ్డ రాజబాబు, పల్లెటి సొలమోను, పల్లేటి శ్రీను, రాజానగరం మండలం టిడిపి ఎస్సీ సెల్ సెక్రెటరీ కొమ్ము సత్తిబాబు,నేకూరి రవి,యార్లగడ్డ నరేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.





## మహా దివ్య లింగార్చన కార్యక్రమం

**పెదపూడి, విశ్వం వాయిస్ న్యూస్:** పెదపూడి మండలం పెదపూడిలో హనుమాన్ దళ్ వారి ఆధ్వర్యంలో "కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు మహా దివ్య లింగార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్న సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. నెల రోజుల పాటు ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వ హిస్తున్నందుకు హనుమాన్ దళ్ సభ్యులను అభినందించిన అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం NDA నాయకులు, పెదపూడి గ్రామ NDA నాయ కులు, కార్యకర్తలు, హను మాన్ దళ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బాల్య నుంచి సృజనాత్మకతను పెంచేందుకు

# ఉపాధ్యాయులకు శిక్షణ

- నూతన ఆవిష్కరణలతో నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటు
- కష్టించి పనిచేస్తే ప్రపంచాన్ని శాసించే స్థాయి చేరువ
- జిజియూలో ఘనంగా ప్రారంభమైన ఐ డి ఈ బూట్ క్యాంప్







**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్** గోదావరి గ్లోబల్ విశ్వ విద్యాలయం(జిజియు)లో ఏ ఐ సి టి ఈ వారి సౌజన్యంతో ఇన్నోవేషన్ డిజైన్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ (ఐ డి ఈ) బూట్ క్యాంప్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. గోదావరి గ్లోబల్ విశ్వ విద్యాలయం కులపతి కేవీవి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన తిరుపతి ఐఐటీ లోని టెక్నాలజీ ఇంక్రిబేషన్ హబ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రోషన్ శ్రీవాత్సవ్ మాట్లాడుతూ తిరుపతి ఐఐటి గ్రామీణ విద్యార్థులకు సృజనాత్మకతతో కొత్త ఆవిష్కరణలకు అవసరమైన నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తోందని చెప్పారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు) అనుసంధానంతో విద్య జిఐఎస్ కార్యక్రమమును త్వరలో ప్రారంభించేందుకు తాము చేయు తందిస్తామని చెప్పారు. సభాధ్యక్షులు జిజియు కులపతి కేవీవి సత్యనారాయణ రాజు(చైతన్య రాజు) మాట్లాడుతూ అపారమైన ప్రజ్ఞ పాఠశాల ఉపాధ్యాయులకు సొంతమని చెప్పారు. కష్టించి పనిచేస్తే ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగవచ్చని సూచించారు. ఉపాధ్యాయులు తమ ఆలోచనలకు సృజనాత్మకతను జోడించి వాటికి కార్యరూపం ఇస్తే భారత ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకాలు అందజేస్తుందని చెప్పారు అటువంటి అద్భుత అవకాశాలను అందిపుచ్చు కోవాలని కోరారు. రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ బ్యూటు క్యాంపును సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని కోరారు. మరో ముఖ్య అతిథి ఐపి అండ్ టెక్నాలజీ ట్రాన్స్ఫర్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ మరియు ( ఏఐసిటిఈ) మేనేజర్ డాక్టర్ ఐ ఎన్ భీమ లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో బాల్య దశ నుంచి సృజనాత్మకతను పెంపొందించే విధంగా పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు రెండు దశల్లో శిక్షణ జరిపామని, ప్రస్తుతం మూడో దశ శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏఐసిటిఈ సౌజన్యంతో స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్, భారత ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ సహకారంతో సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ వారి కంటెంట్కు అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాద్వానీ ఫౌండేషన్ నుంచి హాజరైన కీలక ఉపన్యాస్కులు విశాల్ నాయర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వాద్వానీ ఫౌండేషన్ సౌజన్యంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ అందించడం దీని ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ యు చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో రైతులలో 88% సన్న చిన్న కారు రైతులే ఉన్నారని చెప్పారు . సాంకేతికతను ఉపయోగించి రైతులకు ఎంతో మేలు చేయవచ్చని అన్నారు. ఆ విధంగా రైతులకు ప్రయోజనం కలిగించే వివిధ కార్యక్రమాలను జిజియు చేపడుతోందని చెప్పారు. గ్రామాలలో సైతం సృజనాత్మకత గలవారికి ప్రస్తుతం కొదవలేదని






అయితే వారికి మరింత అవగాహన కల్పిస్తే ఎన్నో అద్భుతాలను చేయగలరని చెప్పారు. అటువంటి ఆసక్తి ఉత్సాహం గల వారిని ప్రోత్సహించేందుకు జిజియు సంసిద్ధంగా ఉందని తెలిపారు. తొలుత జిజియు నిర్వహిస్తున్న బూట్ క్యాంప్ నోడల్ అధికారి డాక్టర్ టి జయానంద కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు, మహారాష్ట్ర, చత్తిస్గడ్, ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాల నుంచి నమోదు చేసుకున్న 271 నుండి ఉపాధ్యాయులు ఈ శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలకు పలువురు ప్రముఖులు హాజరై కీలక ఉపన్యాసాలు ఇస్తారని అన్నారు. ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం డైరెక్టర్ డాక్టర్ ఎం .శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి ఎంఎంఎస్ శర్మ, కార్యక్రమ మోడల్ అధికారులు దండమూడి విజేంద్ర కుమార్, కె. వినోద్ వర్మ, వివిధ విభాగాలు అధిపతులు డైరెక్టర్లు, డీన్స్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర రుడా చైర్మన్ పీల చేతుల మీదుగా

## తనకాలకు ఘన సత్కారం

- తనకాలను అభినందించిన రాష్ట్ర నాయకులు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజమహేంద్రవరం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావుకు అపర భగీరథ బిరుదు వరించిన విషయం పాఠకులకు విధితమే. శుక్రవారం కాకినాడ జిల్లా తునిలో రాష్ట్ర గవర కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన సమారాధనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర రుడా అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ పీల గోవిందు, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర గవర కుల అధ్యక్షులు బుద్ధ శివాజీ వంటి రాష్ట్ర ప్రముఖుల ఆధ్వర్యంలో అపర భగీరథ అవార్డు గ్రహీత తనకాల నాగేశ్వరరావుకు పూలమాలలు వేసి సాల్వతో ఘనంగా సత్కరిస్తూ మెమెంటు, సన్మాన పత్రం అందజేశారు. అనంతరం ఆయన సేవను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలన్నారు. తనకాల మాట్లాడుతూ రాష్ట్ర నాయకులకు, గవర కులస్తులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా గరవ నాయకులు, గవర కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శ్రీ భద్రకాళి విశ్వేశ్వరస్వామి వారికి ఘనంగా

## మహా రుద్రాభిషేకాలు, శాంతి కళ్యాణం

- బత్తులకు పూర్ణకుంభంతో స్వాగతం





**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** మండలంలోని బూరుగుపూడి గ్రామంలో అతి పురాతనమైన శ్రీ భద్రకాళి సమీత విశ్వేశ్వరస్వామి వారికి ఆలయ ధర్మకర్త క్రొవ్విడి సర్రాజు, గ్రామస్తుల ఆధ్వర్యంలో వేద పండితులు కాళ్ళకూరి దుర్గాప్రసాద్ సారథ్యంలో గణపతి హెూమం, మహా రుద్రాభిషేకాలు, లక్ష పత్రి పూజ, శాంతి కళ్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు అశేష భక్తుల శివనామస్మరణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఆయనకు వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, స్వామివారికి ప్రత్యేక పూజలు, వేద పండితుల ఆశీర్వచనాలతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన మహా అన్న సమారాధనకు వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలతో పాటు అన్న వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్

## కార్తిక మాస ఆత్మీయ సమ్మేళనం

శీతాకాలంలో వచ్చే వ్యాధులకు తగుజాగ్రత్తలు వహించాలి



**కొవ్వూరు, విశ్వంవాయిస్ న్యూస్:**
ది ఎ.పి స్టేట్ అసోసియేషన్ ఉభయ గోదావరి జిల్లా సమావేశం కొవ్వూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లంక సత్యనారాయణ,గౌరవ సలహాదారులు,గిరీష్ బాబు, కొమ్మన శ్రీనివాసరావు,గల్లా కేశవ పాల్గొన్నారు.కార్తిక మాస ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాజమండ్రి రాజు న్యూరో హాస్పిటల్ డాక్టర్ బలబద్ర వెంకటరాజు, బలబద్ర గ్యాస్ట్రో ఎంటరాలజీ డాక్టర్ బి.రఘువీర్ పాల్గొని ఈ సంధర్బంగా వైద్యులు మాట్లాడుతూ శీతాకాలంలో వచ్చు వ్యాధులకు తగుజాగ్రత్తలు తీసుకోవలసిన చర్యలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఎంపి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 1/70,పీసా చట్టాలన్ని

# పటిష్టంగా అమలు చేయాలి

### దేవీపట్నం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన అఖిలపక్షం, ఆదివాసి జేఏసీ నాయకులు

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం,పారా లీగల్ వాలంటీర్,ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండల పరిధిలోని దేవారం గ్రామానికి చెందిన భూమి సర్వే నెంబర్ 114/2లో విస్తీర్ణం 4.47 లో ఎల్.టి.అర్ కేసు నెంబర్. 5/2024 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ రంపచోడవరం కోర్టు నందు కేసు ఉండగా 1/70 చట్టానికి,పీసా చట్టానికి విరుద్ధంగా ఈ భూమిలో పీసా గ్రామ సభ తీర్మానం గానీ,దేవీ పట్నం మండల తహశీల్దార్ పర్మిషన్ గానీ ఎటువంటి మైనింగ్ పర్మిషన్ గానీ తీసుకో కుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయం పై దేవీ పట్నం తహసిల్దార్ కరక సత్యనారాయణకు పిర్యాదు చేయగా అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్న విషయం నా దృష్టి కి రాగానే బుధవారం నాడు అక్రమ మట్టి తవ్వకాలు మూసివేశామన్నారు. అలాగే దేవీ పట్నం మండల పరిధిలో ఇల్లీగల్ పనులు చేస్తే ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేసి వాహనాలు సీల్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్



సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్,ఆదివాసీ జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరావు, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్,దేవీ పట్నం బీజేపీ మండల అధ్యక్షుడు,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,రంపచోడవరం టీడీపీ మండల అధ్యక్షుడు కారం సురేష్ బాబు,టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దేటి అంజి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
పరమపవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి నెల నిర్వహించే మాస శివరాత్రి లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజమహేంద్రవరం గోదావరి తీరంలో ఉన్న

## కాకి వారి భవనంలో భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన

- లక్ష కుంకు మార్చన.. పూర్ణాహుతి

శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి మందిరం (కాకి వారి భవనము)నందు ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ వివేకానంద సనాతన ధర్మ ప్రచార సమితి ట్రస్ట్ నిర్వహణలో పురోహితులు బ్రహ్మశ్రీ తొయ్యేటి సీతారామశర్మ ఆధ్వర్యంలో చలంచర్ల వెంకట రత్నాజీ దంపతులచే గణపతి పూజతో ప్రారంభమై గోదావరి నది పూజ, గోపూజ, మహాన్యాసము శ్రీ స్వామివారికి ఏకాదశరుద్ర పంచామృతాభిషేకం లింగార్చన శివదశసహస్ర నామ పారాయణ విష్ణు సహస్ర పారాయణ, చండీ పారాయణ, సుందరకాండ పారాయణ, సూర్య నమస్కారములు, భమిడిపల్లి బాబు దంపతులచే విశేషముగా మహా రుద్ర హెూమము, అనంతరము కాశీ విశ్వేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన, అన్నపూర్ణాదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన సాయంత్రం 6 గంటల నుండి పార్వతీశ్వర కళ్యాణము, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనము, పండిత సత్కారము, బ్రాహ్మణ సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు కాకి నాగేశ్వరరావు అండ్ బ్రదర్స్,నగర ప్రముఖులు ఆకుల వీర్రాజు,అశోక్ కుమార్ జైన్,బూర్లగడ్డ సుబ్బారాయుడు,నందెపు శ్రీనివాస్, కోళ్ళ అచ్యుత రామారావు, గ్రంధి గోపాల్, మద్దాల రవిశంకర్, బత్తుల రాజబాబు, ఒంటెద్దు సూరిబాబు, చించినాడ తాతాజీ విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి



స్వామివారిని దర్శించుకుని పూర్ణాహుతి లో పాల్గొని కళ్యాణం చూసి శ్రీ స్వామివారి శ్రీ అమ్మవారి అనుగ్రహాలను పొందారు. ఈ కార్యక్రమం ప్రతినెలా మసశివరాత్రి రోజున గత 16 సంవత్సరాలు గా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియజేసినారు.

# డిసెంబర్ 1న కాలువలకు నీరు విడుదల



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రబీ సీజన్లో గోదావరి డెల్టా క్రింద డిసెంబర్ 1వ తేది నుంచి 2025 మార్చి వరకు 8,96,507 ఎకరాల ఆయకట్టుకు సాగు, తాగునీరు అవసరాలకు నీటిని విడుదల చేయనున్నట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. తూర్పు డెల్టాలో 2,64,507 పశ్చిమ డెల్టాలో 4,60,000 సెంట్రల్ డెల్టాలో 1,72,000 ఎకరాల ఆయకట్టుకు సాగు నీటిని విడుదల చెయ్యనున్నట్లు తెలిపారు.

# ఉపాధ్యాయ ఎంఎల్సిగా గెలిపించాలి



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** డిసెంబర్ 5న జరుగనున్న తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతా ఓటును తనకు వేసి గెలిపించాలని పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపిమూర్తి విజ్ఞప్తి చేశారు. స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను శాసనమండలికి పంపిస్తే ఉపా ధ్యాయ, అధ్యాపక, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతానని, ప్రజాసంఘాల ఉద్యమాల వాణిని మండలిలో వినిపిస్తానని తెలిపారు.





# అర్హులకు ఇళ్ల స్థలాలు ఇప్పించండి మహాప్రభో

## కూటమి నాయకులు, అధికారులను వేడుకుంటున్న ప్రజలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం కూనవరం సమీప మెట్ట వద్ద రఘు దేవపురం, శ్రీరామనగరం, రాపాక, లంకూరు, సీతానగరం, కూనవరం గ్రామాలకు చెందిన నిరుపేద అర్హులైన ప్రజలకు గత ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితమే ఇంటి పట్టాలు చేతికిచ్చి స్థలం ఎక్కడుందో చూపించకుండా కాలయాపన చేసి వైసీపీ ప్రభుత్వం చేతులు దులుపుకుందని, అప్పట్లో కూటమి ప్రభుత్వం ఒక్కొక్క ఇంట్లో నాలుగు కుటుంబాలు నివసించడం,గత ప్రభుత్వం సెంటున్నర మాత్రమే ఇంటి స్థలం ఇచ్చిందని అది ఎవరికీ ఏ పట్టానా సరిపోదని చెప్పి కూటమి ప్రభుత్వం వచ్చినవెంటనే అర్హులైన వారికి స్థలం ఇస్తామని వాగ్దానం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చి కొన్ని నెలలు గడుస్తున్నా నేటికీ అర్హులైన వారికి రఘుదేవపురం మెట్ట వద్ద స్థలాలను చూపించ లేదని నేటికీ అద్దె ఇంటిలోనే బ్రతుకుతూ అనేక ఇబ్బందులు పడుతున్నామని అర్హులైన ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఒకే ఇంటిలో నాలుగు నుంచి ఐదు కుటుంబాలు జీవనం సాగిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నామని గత వైసిపి ప్రభుత్వం నుండి మొదలుకొని నేటి కూటమి ప్రభుత్వం వరకు మండల అధికారులు,జిల్లా అధికారులు ఎన్నోసార్లు తూతూ మంత్రంగా పర్యవేక్షణ జరిపి వెళ్లిపోతున్నారే తప్ప ప్రజలకు స్థలాలు ఇచ్చిన సందర్భాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే పేద ప్రజలకు మేలు జరుగుతుందని కూటమి ప్రభుత్వాన్ని రాజానగరం నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఈ స్థలాలు పేద ప్రజలకు అప్పగించుటలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన మాకు ఇళ్ళ స్థలాలు అక్కడ వచ్చాయని తెలిసినా మాకు నేటికీ స్థలం ఎక్కడ ఉందో సంబంధిత అధికారులు చూపించలేదని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి మా స్థలాలను మాకు చూపించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాలకుల దగాకోరు విధానాలను ప్రతిఘటించడమే

# అమరులకు నివాళి : కర్నాకుల

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రజలను కార్పొరేటు దోపిడీ, భూస్వామ్య పెత్తనం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలను ప్రతిఘటిస్తూ ప్రాణాలను అర్పించిన విప్లవకారుల ఆశయాలను సాధించే మార్గంలో ప్రజలను సన్నద్ధం చేయడం కోసమే నవంబర్ మాసమంతా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలను నిర్వహించడం జరుగుతున్నదని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తెలిపారు. శుక్రవారం రాజమండ్రిలోని అంబేద్కర్ భవన్లో పిడిఎస్యు విజృంభణ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా వచ్చిన వీరాంజనేయులు మాట్లాడుతూ.. బ్రిటిష్ వలస పాలన నుండి భారతదేశాన్ని, ప్రజలను విముక్తి చేయడానికి ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్,అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్, ద్వారబంధాల చంద్రయ్య తదితరులు పోరాడి ప్రాణాలర్పించారన్నారు. బ్రిటిష్ పాలన నుంచి అధికారాన్ని బదలాయించుకున్న గాంధీ, నెహ్రు, పటేల్ లాంటి వారు ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. విదేశీ దోపిడీ రద్దు కాలేదని దున్నేవాడికే భూమి పంచలేదన్నారు. ప్రజలందరికీ కూడు, గూడు, విద్య, ఆరోగ్యం లభించడం లేదన్నారు. ప్రపంచ జనాభాలో రెండో స్థానంలో ఉన్న భారతదేశం, ప్రజల అభివృద్ధిలో 112 స్థానంలో ఉందన్నారు. మోదీ ప్రభుత్వం ప్రజల అసంతృప్తిని పక్కదోవ పట్టించడానికి మతతత్వం ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెత్తనానికి వ్యతిరేకంగా




ఉద్భవించిన ప్రాంతీయ పార్టీ లౌకిక పార్టీ,లౌకిక అయినా తెలుగుదేశం కేంద్రంలోని బిజెపితో కూటమి కట్టి చంద్రబాబు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశాడు అన్నారు. మోది విధానాలకు వ్యతిరేకంగా గొంతు విప్పిన మేధావులను ,ప్రజాస్వామిక వాదులను అక్రమ కేసులో ఇరికించి దశాబ్దాల పాటు జైల్లో బంధిస్తున్నారని ,ఎన్డీఏ కూటమిలో చేరడం ద్వారా చంద్రబాబు ఈ విధానాలకు వత్తాసు పలికాడని అన్నారు. 100 రోజుల పాలన ప్రజల సమస్యల మీద ఒక్క అడుగు కూడా పడలేదన్నారు. ప్రజల అసంతృప్తిని పక్కదోవ పట్టించడానికి తిరుపతి లడ్డు దళిత హోం మంత్రి మీద పవన్ విమర్శలు వంటి చర్యలకు పాల్పడుతున్నారని,ఈ విధానాలను ప్రజలందరూ వ్యతిరేకిస్తూ,తమ సమస్యల మీద ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, మడికి సత్యం,డి సురేష్ ,పి డి ఎస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్,మహిళ సంఘం నాయకురాలు నిరీక్షణ,డాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలు సులభతరం కావాలి...

# ఆన్లైన్ లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రంలో రెవెన్యూ సేవలు సులభతరం కావాలని.....ఆన్లైన్ లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ కాలంలో కూడా సర్టిఫికేట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని సిఎం అన్నారు. బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్ కం సర్టిఫికెట్ వంటి సర్వీసుల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా ఆన్ లైన్ లో సేవలు పొందేలా చేయాలన్నారు. రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. ఈ సమీక్షకు మంత్రి అనగాని సత్యప్రసాద్ తో పాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం తీరుపై సిఎం సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలపై అన్ని శాఖలకు సంబంధించి 1,74,720 అర్జీలు రాగా అందులో 67,928 అర్జీలు కేవలం రెవెన్యూ విభాగం నుంచే వచ్చాయి. మొత్తం అర్జీలలో 1,32,572 పరిష్కరించగా...ఇందులో 49,784 రెవెన్యూ సమస్యలకు సంబంధించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ రికార్డులు, భూ కబ్జాలు, అసైన్మెంట్ భూములు వంటి సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు వివరించారు. ప్రజల నుంచి వచ్చే వినతులపై సత్వర, పూర్తి స్థాయి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. తమ వినతులు, సమస్యలపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపై ఉంటే సహించేది లేదని సిఎం వ్యాఖ్యానించారు. ఒక దరఖాస్తు వస్తే దాన్ని పూర్తి స్థాయిలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని... మొక్కుబడి తంతు కుదరదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా ఎప్పుడూ లేనంతగా రెవెన్యూ శాఖ పరిధిలో పెద్దమొత్తంలో సమస్యలు తలెత్తాయని...వీటి పరిష్కారం కోసం ప్రజలు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని సిఎం అన్నారు. ప్రజలు సులభంగా రెవెన్యూ సేవలు పొందేందుకు



> ధృవపత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదు
>
> రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీల పరిష్కారంపై థర్డ్ పార్టీతో ఆడిట్ ఆన్లైన్ రికార్డులు మార్చి ప్రజలను భయపెట్టి భూములు కొట్టేసిన వారిపైన కఠిన చర్యలు
>
> రెవెన్యూ శాఖ సమూల ప్రక్షాళన.... తప్పు చేసే అధికారులకూ శిక్ష
>
> రీసర్వేతో తెలెత్తిన 2.29 లక్షల సమస్యల సత్వర పరిష్కారం....
>
> సమస్యలకు తావు లేకుండా రీ సర్వే చేపట్టాలి
>
> ఫ్రీ హోల్డ్ భూముల్లో జరిగిన 7,827 ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్ లపై విచారణ
>
> రెవెన్యూ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అవసరమైన ప్రక్షాళన చేపట్టాలని సిఎం అభిప్రాయపడ్డారు. ఏ తరహా ఫిర్యాదును ఎలా పరిష్కరిస్తున్నారు, ఎంత సమయం తీసుకుంటున్నారు, ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవుతుందా లేదా అనే అంశాలపై థర్డ్ పార్టీ ద్వారా ఆడిట్ చెయ్యాలని సీఎం అన్నారు. గత 5 ఏళ్లలో జరిగిన భూ కబ్జాలు, తప్పుడు లావాదేవీలు, వివాదాలపై శాఖా పరంగా తీసుకుంటున్న చర్యలను, నివేదికలను అధికారులు వివరించారు. రాష్ట్రంలో గత 5 ఏళ్లలో 13,59,805 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారని...వీటిలో 4,21,433 ఎకరాలు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీ హోల్డ్ చేసినట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. మొత్తం ఫ్రీ హోల్డ్ భూముల్లో 25,284 ఎకరాలు రిజిస్ట్రేషన్ అవ్వగా...అందులో 7,827 ఎకరాల భూముల రిజిస్ట్రేషన్ లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ 7,827 ఎకరాలకు సంబంధించి జరిగిన అవకతవకల్లో రెవెన్యూ అధికారుల, సిబ్బంది సహా ఎవరి పాత్ర ఉంది, కారకులు ఎవరు, తెరవెనుక ఉన్న వాళ్లు, బీనామీలు, రాజకీయ నేతల ప్రమేయాన్ని కూడా తేల్చాలని సిఎం ఆదేశించారు.

ఫ్రీ హోల్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ లు జరిగిన మొదటి 10 మండలాలపై అధికారులు సీఎంకు వివరించారు. పెనుకొండ, నందలూరు, వెదురుకుప్పం, ధర్మవరం, వీరబల్లి, సోమందేపల్లి, ఏర్పేడు, దోర్నాల, రొద్ద, రామా పురం మండలాల్లో పెద్ద మొత్తంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు అధికారులు తెలిపారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి.... .కారకులపై చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. అదే విధంగా 4,21,433 ఎకారాల ఫ్రీ హోల్డ్ భూమల్లో జరిగిన నిబంధన ఉల్లంఘనలను కూడా తేల్చాలని సిఎం అధికారులను అన్నారు.

రీ సర్వే సమస్యల సత్వర పరిష్కారం

మొత్తం 16,816 గ్రామాలకు గాను 6,698 గ్రామాల్లో 85 లక్షల ఎకరాలల్లో రీ సర్వే పూర్తి అయ్యింది. అయితే ఆ రీ సర్వేలో తప్పులపై ప్రజల నుంచి 2,79,148 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని పరిష్కరించడంతో పాటు...ఇప్పటికే రీ సర్వే జరుగుతున్న గ్రామాలతో పాటు....రీ సర్వే మొదలవ్వని గ్రామాల్లోకూడా



పారదర్శకంగా, సమస్యలు తలెత్తకుండా సర్వే పూర్తి చెయ్యాలని సిఎం అదేశించారు. అనంతరం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 77,98,516 సరిహద్దు రాళ్లు నాటి సిఎం బొమ్మలతో ముద్రించింది. కూటమి ప్రభుత్వం వీటిని తొలగించి సరిహద్దు రాళ్లు ఇస్తామన్న మాట మేరకు...ఆ రాళ్లపై బొమ్మల తొలగింపు జరుగుతోంది. దీనిలో భాగంగా ఇప్పటి వరకు 4,40,651 రాళ్లపై బొమ్మలు తొలగించారు. ఒక్కో రాయిపై బొమ్మ తొలగించేందుకు రూ. 15 ఖర్చు అవుతుంది. మొత్తం అన్ని రాళ్లపై గత పాలకుల బొమ్మలు తొలగించేందుకు రూ. 12 కోట్లు ఖర్చు అవుతుందని...జనవరి నాటికి ఈ పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి వివరించారు. చివరిగా సిఎం మాట్లాడుతూ.....రెవెన్యూ శాఖ సమూల ప్రక్షాళన ద్వారా, కఠిన నిర్ణయాల ద్వారా ప్రజల ఇబ్బందులు తగ్గించాలని అన్నారు. భూములు బలవంతంగా లాక్కునేందుకు 22ఎలో పెడతామని బెదిరించి చేసిన కబ్జాలు అనేకం ఉన్నాయని వీటిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కూడా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో పిడి యాక్ట్, యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ లను సమర్థవంతంగా ఉపయోగించి భూ మాఫియాకు అడ్డుకట్ట వేయాలన్నారు. సామాన్య ప్రజలను, పేదలను, బలహీనులను బెదిరించి భూ కబ్జాలు చేసేవాళ్లు.....హంతకులతో సమానం అని...ఇలాంటి వారి పట్ల కఠినంగా ఉండాలని సిఎం అన్నారు. కొందరు అధికారులు, సిబ్బంది రికార్డులు మార్చి చేసిన అవినీతి కారణంగా ఎంతో విలువైన భూములు కోల్పోయి ప్రజలు రోడ్డున పడ్డారని....ఇలాంటి వాటికి ఇక ముగింపు పలకాలని సిఎం అన్నారు. ఆన్లైన్ లో భూ రికార్డులు మార్చి ప్రజలను భయపెట్టి భూములు కొట్టేసిన ఘటనల్లో పాత్రదారులైన అధికారులపైనా, సిబ్బంది పైనా చర్యలు తీసుకోవాలన్నారు.

రెవెన్యూ శాఖలో సమూల ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని....తద్వారా ప్రజల ఆస్తులు, భూములకు రక్షణ కల్పించి వారికి ఒక భరోసా కల్పిస్తామని సిఎం అన్నారు.



### ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విశాఖ డైరీ అవినీతి విచారణకు

# ప్రత్యేక హౌస్ కమిటీ ఏర్పాటు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు విశాఖ డైరీ అవినీతి, అక్రమాలపై విచారణ కోసం ప్రత్యేక హౌస్ కమిటీని నియమించారు. నవంబర్ 20న శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడంతో ఈ కమిటీ ఏర్పాటుకు అడుగు పడినట్లు స్పీకర్ తెలిపారు.
కమిటీ చైర్మన్: జ్యోతుల నెహ్రూ,
కమిటీ సభ్యులు: బొండ ఉమామహేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్.వి. ఎస్.కే.కె. రంగా రావు, దాట్ల సుబ్బరాజును నియమించారు. కమిటీ సమగ్ర విచారణ జరిపి, రెండు నెలల లోపు విచారణ పూర్తి చేసి నివేదికను సమర్పించాల్సిందిగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఇది ఒక కీలక అడుగుగా ఆయన అభిప్రాయపడ్డారు.

# పాఠశాలల ఆయాల వేతనాలు చెల్లించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం ప్రభుత్వ పాఠశాలలో, పనిచేస్తున్న శానిటేషన్ (ఆయా) వర్కర్లకు 4 నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ పాఠశాలల శానిటేషన్ (ఆయా) కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం డిఇఒకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి.పవన్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న పేదవర్గాల వారు ప్రభుత్వ పాఠశాలలో అనేక దశాబ్దాలుగా శానిటేషన్ కార్మికులుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. వీరికి దాదాపుగా 4 నెలల నుండి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాలయని తెలిపారు. సెప్టెంబర్ 2న ప్రభుత్వం జిఒ నెం.413 ఇచ్చి ఏప్రిల్, మే నెలలకు సగం వేతనాలు రూ.3 వేలు, జూన్ నెలకు పూర్తివేతనం రూ.6 వేలు చెల్లించినట్టు తెలిపారు. నేటికీ జులై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ 4 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. 300 మంది విద్యార్థులకు ఒక ఆయా ఉండటం వల్ల ఆయాలపైన విపరీతమైన పనిభారం పెరిగిందన్నారు. 50 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలని కోరారు. శానిటేషన్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పాఠశాలలను, కళాశాలలను పరిశుభ్రంగా ఉంచే శానిటేషన్ (ఆయా) వర్కర్లు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, చాలీ చాలని వేతనాలతో, నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉండటం వల్ల కుటుంబాలను పోషించలేక చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## షాలిని పాండే సోకుల జాతర

వలపుల వయ్యారాలతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేస్తోంది షాలిని పాండే. ఇటీవల తెలుగులో ఈ బ్యూటీకి సినిమా ఆఫర్స్ తగ్గినా క్రేజ్ మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం తమిళ ఇండస్ట్రీపై ఈ బ్యూటీ దృష్టి పెట్టింది. తాజాగా ఓ మూవీలో నటిస్తుంది.అటు ఫొటో షూట్‌లో తన అందచందాలను ప్రదర్శిస్తూ రెచ్చిపోతుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి. షాలిని పాండే, భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి. 1994 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ పట్టణంలో జన్మించింది. షాలిని పాండే 2017లో విడుదలైన "అర్జున్ రెడ్డి" సినిమా ద్వారా తెలుగు సినిమా రంగంలో అడుగుపెట్టారు. విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించిన ఈ చిత్రం సూపర్ హిట్ అవ్వడంతో షాలిని పాండేకు ప్రేక్షకుల ప్రీతి, విమర్శకుల ప్రశంస లభించాయి. షాలిని పాత్రలు ఎంచుకోవడంలో తనదైన ప్రత్యేకతను కలిగి ఉంటారు. సహజమైన అభినయం, స్క్రిప్ట్ ఎంపికలో సాహసం ఆమెను ఇండస్ట్రీలో ప్రత్యేకంగా నిలిపాయి.

## వెండితెర మీద రియల్ భారీ తనం..!




ఈమధ్య పాన్ ఇండియా సినిమాల్లో ఎక్కువగా గ్రాఫిక్స్ వాడుతున్న విషయం తెలిసిందే. విజువల్ వండర్స్‌గా తెర మీద అద్భుతాలు ఆవిష్కరించేందుకు ఎక్కువగా వి.ఎఫ్.ఎక్స్ మీద ఆధారపడి ఉంటుంది. ఐతే ఎంత బాగా చూపించినా సరే అవి న్యాచురల్ అందాలను మ్యాచ్ చేయలేవు. ఐతే వెండితెర మీద రియల్ అందాలు అది కూడా ఊహించిన దాన్ని ఊహించిన విధంగా తెరకెక్కించాలంటే అది కొంతమంది వల్లే అవుతుంది. దాన్ని సుసాధ్యం చేసి చూపిస్తున్నాడు స్టార్ డైరెక్టర్ శంకర్. శంకర్ సినిమా వస్తుంది అంటే విజువల్ గ్రాండియర్ కంపల్సరీ. కథ కథనాలు ఆయన టేకింగ్ అంతా ఒక లెక్క అయితే విజువల్స్ మరో లెక్క అనిపిస్తాయి. శంకర్ సినిమా అంటేనే భారీతనం అనిపించేలా ఆయన సినిమాలు ఉంటాయి. ఈమధ్యనే భారతీయుడు 2 సినిమా రిజల్ట్ తేడా కొట్టినా ఆయన భారీతనం కనిపించింది. ఐతే త్వరలో రాబోతున్న గేమ్ ఛేంజర్ సినిమాలో కూడా శంకర్ మార్క్ విజువల్ ట్రీట్ ఉండబోతుంది. గేమ్ ఛేంజర్ సినిమా నుంచి వస్తున్న ప్రచార చిత్రాలు చూస్తే ఆ విషయం అర్థమవుతుంది. గ్లోబల్ స్టార్ రాం చరణ్ లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సాంగ్స్ విషయంలో శంకర్ స్పెషల్ కేర్ తీసుకుంటున్నారని తెలుస్తుంది. అందుకే ఒక్కో పాట ఒక్కో ఆణిముత్యం అనిపించేలా చేస్తుంది. జరగండి జరగండి, రా మచ్చా రా లేటెస్ట్‌గా నానా హైరానా సాంగ్. సాంగ్ టీజర్స్ తోనే వారెవా అనిపించేస్తున్నారు. ఈమధ్య ఎక్కువగా గ్రాఫిక్స్ కి అలవాటు పడిన ఆడియన్స్ కు రియల్ విజువల్ ట్రీట్.. అంటే రియల్ లొకేషన్స్ తో ప్రేక్షకుల కళ్లని మ్యాజిక్ చేసేలా ఈ సినిమా ఉండబోతుంది. గేమ్ ఛేంజర్ లో చాలా హైలెట్స్ ఉండగా శంకర్ మార్క్ ఈ గ్రాండియర్ విజువల్స్ కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలుస్తుంది. శంకర్‌తో కలిసి మొదటిసారి పని చేస్తున్న థమన్ కూడా ది బెస్ట్ మ్యూజిక్ అందిస్తున్నాడు.

## మల్లూ లిరిక్స్‌తో 'పుష్ప' సాంగ్..




పాన్ ఇండియా లెవెల్‌లో ఇప్పుడు సినీ ప్రియులంతా వెయిట్ చేస్తున్న వన్ అండ్ ఓన్లీ మూవీ పుష్ప: ది రూల్. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో రూపుదిద్దుకుంటున్న ఆ సినిమా కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరోసారి బన్నీ, సుక్కు కలిసి ఎలాంటి మ్యాజిక్ చేస్తారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ చేసిన మేకర్స్.. వాటిని రోజురోజుకు పెంచుకుంటూ పోతున్నారు. కచ్చితంగా ఫస్ట్‌రోజే సినిమా చూసేయాలనే ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు. వరుస ఈవెంట్స్‌తో సందడి చేస్తున్నారు. అదే సమయంలో అదిరిపోయే అప్డేట్స్‌తో పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేస్తూనే ఉన్నారు పుష్ప-2 మేకర్స్. ఇప్పటికే సినిమా నుంచి మూడు సాంగ్స్ రిలీజ్ చేయగా.. ఒకటి మించి మరొకటి హిట్ అయిందనే చెప్పాలి. రీసెంట్ గా పుష్ప సీక్వెల్ నుంచి నాలుగో సాంగ్ ను విడుదల చేశారు మేకర్స్. మాలీవుడ్ ఈవెంట్‌లో అనౌన్స్ చేసిన పీలింగ్స్ పాట ప్రోమోను రిలీజ్ చేశారు. సాంగ్ అంతా మలయాళ లిరిక్స్‌తో ఉండనుందని ఇప్పటికే బన్నీ తెలిపారు. మలయాళ ప్రేక్షకులకు స్పెషల్ సర్ప్రైజ్ ఉంటుందని అల్లు అర్జున్ చెప్పినట్లే పీలింగ్స్ ప్రోమో ఉందని చెప్పాలి. పక్కా మలయాళీ బీట్స్‌తో సాంగ్ అందరినీ ఆకట్టుకుంటుందని ప్రోమో క్లారిటీ ఇచ్చేసింది. గ్లింప్స్‌లో విజువల్స్ చాలా రిచ్‌గా కనిపిస్తున్నాయి. అల్లు అర్జున్, రష్మిక తమ లుక్స్‌తో పక్కాగా అట్రాక్ట్ చేసేలా కనిపిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ మరోసారి తన మ్యాజిక్‌ను రిపీట్ చేయడం పక్కా అని ప్రోమో ద్వారా అర్థమవుతోంది. ప్రస్తుతం పీలింగ్స్ సాంగ్ ప్రోమో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారింది.

## మెగా వేలంలో అతన్ని తీసుకోవాలనుకున్నాం: ఢిల్లీ క్యాపిటల్స్




ఐపీఎల్ 2025 మెగా వేలంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రికార్డ్ ధరను దక్కించుకున్న విషయం తెలిసిందే. రూ. 27 కోట్ల భారీ ధరకు అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా రిషభ్ పంత్‌ను తిరిగి తీసుకునే ప్రయత్నం ఢిల్లీ క్యాపిటల్స్ చేయగా.. లక్నో అమాంతం అతని ధరను పెంచేసింది. దాంతో ఢిల్లీ క్యాపిటల్స్ వెనుకడుగు వేయాల్సి వచ్చింది. వాస్తవానికి మెగా వేలంలో తాము తీసుకోవాలనుకుంది రిషభ్ పంత్‌ను కాదని, టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేయాలనుకున్నామని ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్ తెలిపారు. కానీ పంజాబ్ కింగ్స్ అతన్ని రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయడంతో వెనకడుగు వేసామని చెప్పాడు. తమ తొలి ప్రాధాన్యత ఆటగాడు చేజారడంతోనే పంత్ కోసం ప్రయత్నించామని వివరించాడు.ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్, రిషభ్ పంత్ ఆలోచనలు వేర్వేరుగా ఉండటంతోనే అతన్ని వేలంలోకి వదిలేసామని కూడా పార్థ్ జిందాల్ స్పష్టం చేశాడు. 'ఫ్రాంచైజీని నడిపించే విషయంలో రిషభ్ పంత్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ భేదాభిప్రాయాలు వచ్చాయి. అతని నాయకత్వం గురించి మేం (సహ యజమాని కిరణ్ గ్రంధి, జిందాల్) ఇచ్చిన ఫీడ్ బ్యాక్‌ను రిషభ్ పంత్ మరోలా అర్థం చేసుకున్నాడు. దాంతో భావోద్వేగపూరితమైన నిర్ణయం తీసుకున్నాడు. రిషభ్ పంత్‌ను జట్టులో కొనసాగించేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నింటినీ చేశాం. టీమిండియాకు సారథ్యం వహించాలన్నది అతని కోరిక. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా తన సారథ్య ప్రయాణాన్ని మొదలు పెట్టాడు. అతన్ని ఆపేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించాం. కానీ పంత్ వెళ్లిపోవాలనుకున్నాడు. ఎప్పుడైతే పంత్‌ను రిటైన్ చేసుకోలేదో అప్పుడే అతని కోసం వేలంలో మళ్లీ ప్రయత్నించవద్దని అనుకున్నాం. కానీ అతనితో ఉన్న సత్సంబంధాలతోనే వేలంలో ఆర్‌టీఎమ్ కార్డ్ ఉపయోగించాం. వాస్తవానికి పంత్.. వేలంలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నప్పుడే నేను, కిరణ్ మరో ప్రత్యామ్నాయ ఆటగాడిని టార్గెట్ చేయాలనుకున్నాం.శ్రేయస్ అయ్యర్‌ను మా ప్రైమరీ టార్గెట్‌గా పెట్టుకున్నాం. కానీ అతన్ని పంజాబ్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది.

## వాటర్ డ్రోన్ కార్యకలాపాలు నిర్వహణకు అనువైన ప్రాంతాలను అన్వేషణ

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 29: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వాటర్ డ్రోన్ కార్యకలాపాలు నిర్వహణకు అనువైన ప్రాంతాలను అన్వేషణ ద్వారా గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులు ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో వాటర్ డ్రోన్స్ కార్యక్రమాల నిర్వ హణ గూర్చి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఎయిర్లైన్స్ డెవలప్మెంట్‌లో భాగంగా వాటర్ డ్రోన్స్‌కు అనువైన ప్రాంతాలను ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని ఆ మేరకు జిల్లాలో వాటర్ డ్రోన్స్ కు అనువైన ప్రాం తాలను గుర్తించాల న్నారు. సముద్రపు బ్యాక్ వాటర్ ఎల్లప్పుడూ ఉండే ప్రాంతాలను నది ప్రాంతాలను గుర్తించాలని వాటర్ డ్రోన్స్ కార్యకలాపాలకు అనువుగా డ్రోన్ లాం డింగ్, యూటర్న్ తిరి గేందుకు రన్వేకు వీలు గా1.8 ఎకరాల విస్తీర్ణం గల భూమిని గుర్తించాల న్నారు. నీటి వినియోగ దారుల సంఘాలు భాగస్వామ్యంతో అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. సముద్ర తీర%శీ%,ఐ.పోలవరం పాసర్లపూడి యానా%శీ% పరిసర ప్రాంతాల్లో ఈ లొకేషన్స్ ఉంటాయని ఆయన తెలిపారు. అదేవిధంగా నీటి లోతు కనీసం 6 అడుగులు ఉండే ప్రాంతాలు మాత్ర మే ఎంపిక చేయాలన్నా రు. ఈ యొక్క నివేదిక లను సమర్పించిన పిదప వాటర్ డ్రోన్స్ నిర్వహణ కార్యకలాపాలు భౌగోళిక పరిస్థితులు పర్యావరణం పై పూర్తిస్థాయిలో సాంకేతిక బృందం అధ్యయనం చేసి సాధ్యసాధ్యా లను నిర్ణయిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అదేవి ధంగా విద్యుత్ స్తంభాలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఉద్యాన వృక్షాలు, భూ సేకరణ, తదితర అంశా లపై కూడా సాంకేతిక బృందం అధ్యయనం చేయనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, ఆర్డీవోలు డి అఖిల, పి శ్రీకర్ కే మాధవి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శంకర్రావు ఆర్ అండ్ బి ఎస్ఈ బి రాము సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కే ప్రభాకర్, ఆర్డబ్ల్యూ ఎస్ఎస్ఇ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి డీఐపిఆర్ఓ కే లక్ష్మీనారాయణ తదిత రులు పాల్గొన్నారు

## పింక్ బాల్ టెస్ట్‌కు శుభ్‌మన్ గిల్..




టీమిండియా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ గాయానికి సంబంధించి అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. ప్రస్తుతం గిల్ ఎలాంటి నొప్పి లేకుండా నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడని చెప్పాడు. తొలి టెస్ట్‌కు ముందు ప్రాక్టీస్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ గాయపడిన విషయం తెలిసిందే. బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా బంతి.. అతని ఎడమ చేతి బొటనవేలికి బలంగా తాకడంతో ఫ్రాక్చర్ అయ్యింది. దాంతో పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌కు గిల్ దూరమయ్యాడు. ఈ గాయం కారణంగా గత 10 రోజులుగా గిల్ బ్యాట్ పట్టలేదు. తొలి టెస్ట్‌లో ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా.. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా జరిగే పింక్ బాల్ టెస్ట్‌కు సమయాత్తమవు తోంది. ఈ పింక్ బాల్ మ్యాచ్‌కు ముందు శని, ఆదివారం(నవంబర్ 30, డిసెంబర్ 1) ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్‌తో రెండు రోజుల వామప్ మ్యాచ్ ఆడనుంది. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌కు ముందు శుభ్‌మన్ గిల్ నెట్స్‌లో బ్యాటింగ్ చేశాడు. వామప్ మ్యాచ్ నేపథ్యంలో అభిషేక్ నాయర్.. శుక్రవారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా గిల్ గాయానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అతని గాయాన్ని మా ఫిజియో టీమ్ పర్యవేక్షిస్తోంది. అతని గాయం స్థితి గురించి నాకు తెలియదు. కానీ బ్యాటింగ్ చేసే సమయంలో మాత్రం గిల్ కంఫర్ట్‌గా కనిపించాడు. ఇండోర్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడు. రేపు అతను ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతాడా లేదా? అనేది తర్వాత నిర్ణయిస్తాం.'అని అభిషేక్ నాయర్ చెప్పుకొచ్చాడు. శుక్రవారం జరిగిన టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌లో గిల్.. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. అండర్ ఆర్మ్ బంతులను ఆడాడు. అడిలైడ్ వేదికగా జరిగే పింక్ బాల్ టెస్ట్‌తో గిల్ రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది.

## ఇది నయా భారత్ ! : రికీ పాంటింగ్

అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ఆరంభించింది.పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఆరంభ పోరులో దుమ్మురేపింది. ఆల్‌రౌండ్ షోతో కంగారూలను కంగారు పెట్టించింది. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ పరాజయాన్ని మరిచి చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. ఎన్నో ప్రతికూలతల మధ్య భారత్ పెర్త్ టెస్టును ఆడి గెలిచింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ జట్టుకు దూరమైనా, ఆటగాళ్లు అంతగొప్పగా ఫామ్‌లో లేకపోయినా.. స్టాండ్‌బై కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా హయంలో భారత జట్టు విజయాన్ని అందుకుంది. బుమ్రా ఎనిమిది వికెట్లతో, యశస్వీ జైస్వాల్ (161), విరాట్ కోహ్లి (100 నాటౌట్) సెంచరీలతో విజయంతో ప్రధాన పాత్ర పోషించారు.అయితే పెర్త్ టెస్టులో ఆస్ట్రేలియా ఓడిపోతుందని, అసలు టీమిండియా గెలుస్తుందని ఊహించలేదని ఆసీస్ దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ అన్నాడు. ఇది సరికొత్త భారత్ అని కొనియాడాడు. స్వదేశాల్లో కంటే విదేశాల్లోనే అత్యుత్తమ ఆడే జట్టుగా ఎదిగిందని ప్రశంసించాడు. పెర్త్ టెస్టు విజయమే దానికి ఉదాహరణ అని తెలిపాడు. అయితే దాదాపు 300 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసిన ఆస్ట్రేలియాను ఈ ఓటమి తీవ్రంగా బాధిస్తుందని పాంటింగ్ అన్నాడు. పెర్త్ టెస్టులో తొలి రోజు.. టాస్ గెలిచి తొలుత టీమిండియా బ్యాటింగ్ ఎంచుకున్న నిర్ణయం గురించి ఎంతో మంది తన అభిప్రాయాన్ని అడగ్గా, అది సరైన నిర్ణయమని తెలిపానని పాంటింగ్ పేర్కొన్నాడు.

## ఎస్డిపిఓ ఆఫీసును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలో శుక్రవారం రాత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావువార్షిక తనిఖీలో భాగంగా రామచంద్రపురం ఎస్డీపీవో ఆఫీసుకు వచ్చారు. తనిఖీలో భాగంగా కేసు పైళ్లను, రికార్డులను తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తపరిచినారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ బి.రామకృష్ణ, సీఐ పి.దొరరాజు, సబ్ డివిజన్ ఎస్ఐ జానీ బాషా, లక్ష్మణ్, బుజ్జిబాబు, రవికుమార్, ఆచార్యులు, హరికోటి శాస్త్రి పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com